నేటి దినపత్రిక
# సూర్య
ఉత్తరాంధ్ర
శనివారం
1-6-2024
పేజీలు 5
www.suryaa.com
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం
శ్రీకాకుళం



## పోస్టల్ బ్యాలెట్ లెక్కింపునకు పక్కా ఏర్పాట్లు

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా.ఎ. మల్లికార్జున




**విశాఖపట్నం, మే 31, మేజర్‌న్యూస్:** పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపునకు పక్కా ఏర్పాట్లు చేయాలని, ఎక్కడా ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత విభాగాల అధికారులను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా.ఎ. మల్లికార్జున ఆదేశించారు. జూన్ 04వ తేదీన జరగనున్న ఓట్ల లెక్కింపు నేపథ్యంలో ఏయూ ఇంజనీరింగ్ కళాశాల పరిధిలో ఓట్ల లెక్కింపు కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఈ క్రమంలో ఈఈఈ బ్లాక్ లో ఏర్పాటు చేసిన పార్లమెంటు పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు కేంద్రంలో జరుగుతున్న ఏర్పాట్లను శుక్రవారం పరిశీలించి అక్కడ అధికారులకు పలు సూచనలు చేశారు. పోలైన ఓట్లకు అనుగుణంగా టేబుళ్లను ఏర్పాటు చేయాలని, సిబ్బందిని అందుబాటులో ఉంచాలని సూచించారు. ప్రతి టేబుల్ వద్దా కేటాయించిన సిబ్బంది వారగీ కుర్చీలు వేయాలని చెప్పారు. బ్యాలెట్లను ఒక చోట వేసి వేరు చేసే విధంగా అవసరమైన సామగ్రిని సమకూర్చి పటిష్ట ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు. నిబంధనల అనుసరించి పటిష్ట చర్యలు చేపట్టాలని సూచించారు. కౌంటింగ్ కేంద్రం చుట్టూ పటిష్టమైన మెస్ ఏర్పాటు చేయాలని, ఏజెంట్లు కూర్చునేందుకు అనుగుణంగా కుర్చీలు వేయాలని చెప్పారు. ఆయనతో పాటు పోలీసు జాయింట్ కమిషనర్ ఫక్కీరప్ప, జిల్లా రెవెన్యూ అధికారి కె. మోహన్ కుమార్, ఆయా నియోజకవర్గాల ఆర్వోలు, ఎన్నికల విభాగం అధికారులు ఉన్నారు.

### లెక్కింపు వేళ..
## విజయోత్సవ ర్యాలీలు, ఊరేగింపులొద్దు

- ప్రత్యేక ఉత్తర్వుల ద్వారా హెచ్చరించిన జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లికార్జున
- జూన్ 03 నుంచి 06వ తేదీ వరకు విశాఖపట్టణం జిల్లాలో అమల్లో 144 సెక్షన్



**విశాఖపట్నం, మే 31, మేజర్‌న్యూస్:** జూన్ 04వ తేదీన జిల్లాలో భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం ఓట్ల లెక్కింపు ప్రక్రియ జరుగుతుందని, ఈ మేరకు జిల్లా యంత్రాంగం తరపున ఏయూ ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన లెక్కింపు కేంద్రాల్లో పటిష్ట ఏర్పాట్లు చేశామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్

మిగతా 2లో

## ఎగ్జిట్ పోల్స్‌పై టెన్షన్..!

- ఎవరి పక్షాన ఫలితం రానుందో..
- క్రాస్ ఓటింగ్ ఎవరి కొంప ముంచుతుందో
- అభ్యర్థుల్లో తీవ్ర ఉత్కంఠ
- చూద్దాం అనే ధోరణిలో ఓటర్లు




(మేజర్‌న్యూస్-విశాఖపట్నం)

ఎగ్జిట్ పోల్స్ ఫలితాల కోసం అభ్యర్థుల్లో ఉత్కంఠ పెరిగిపోతోంది. ఎగ్జిట్ పోల్స్ శనివారం సాయంత్రం వెలువడనున్నాయి. దేశ వ్యాప్తంగా జరుగుతున్న ఎన్నికలు శుక్రవారం సాయంత్రంతో పూర్తి కావడంతో ఎగ్జిట్ పోల్స్ విడుదలకు ఎన్నికల సంఘం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో శనివారం విడుదలయ్యే ఎగ్జిట్ పోల్స్ కోసం అంతా ఎదురు చూస్తున్నారు. హోరాహోరీగా సాగిన ఈ ఎన్నికల్లో ఎవరు విజేతలో ఎవరికీ అంతు చిక్కడం లేదు. ఎవరి వర్గాలు వారికే ఓటేసినట్టు నివేదికలు తయారు కావడం ఒక ఎత్తయితే...సర్వేలు కూడా ఏ పార్టీకయితే ఆ పార్టీకి అనుబంధంగానే నివేదికలు రూపొందించడం పలు అనుమానాలకు దారి తీస్తోంది. ఓటరు మహాశయులు మాత్రం అభ్యర్థుల ను ఆందోళనలో పడేశారు. పోల్ మేనేజ్‌మెంట్ అంతా పక్కాగా జరిగిందన్న అధికార పార్టీకి ఓటర్లు తీరు అంతు చిక్కలేదు. కూడికలు..తీసివేతల అనంతరం కూడా ఓటరు అంచనా అభ్యర్థులకు షాక్‌లా గానే ఉంది. ఎవరి అంచనాలు వారికి ఉన్నా ఎన్నికల ఫలితాలు కోసం తీవ్ర ఉత్కంఠతో ఎదురు చూస్తున్నారు. అయితే అసలు

మిగతా 2లో

## పదవీ విరమణ పొందిన ఎస్సైలకు ఆత్మీయ వీడ్కోలు

### ఘనంగా సన్మానించిన జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ




**అనకాపల్లి, మే 31, మేజర్‌న్యూస్:** జిల్లా పోలీసు కార్యాలయంలో ఆత్మీయ వీడ్కోలు సన్మాన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ హాజరై పదవీ విరమణ పొందిన ఎస్సైలు ఎం.రామకృష్ణ (స్పెషల్ బ్రాంచ్), కె.వెంకట్రావు (స్పెషల్ బ్రాంచ్), ఏఎస్సై బి.అప్పారావు (రావికమతం పిఎస్) లకు ఘనంగా సన్మానించి, జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో అంకితభావంతో మంచి సేవలు అందించారని, సుదీర్ఘకాలం పాటు విధులు నిర్వర్తించారన్నారు. విధి నిర్వహణలో క్రమశిక్షణతో ఎక్కడ రాజీ పడకుండా ఉద్యోగ బాధ్యతలు చక్కగా నిర్వర్తించారని ఈ సందర్భంగా ఎస్పీ అభినందించారు. పోలీసు ఉద్యోగం చాలా ఒత్తిడితో కూడుకున్నదన్నారు. ప్రజలకు నేరుగా సేవలు అందించడం పోలీసు ఉద్యోగంలోనే జరుగుతుందన్నారు. అలాంటి ఉద్యోగంలో మనం చేరడం చాలా గొప్ప అదృష్టంగా భావించలన్నారు. రిటైర్డ్ అవుతున్న పై అధికారులు వరుసగా వారు పోలీస్ శాఖలో కానిస్టేబుల్ గా ప్రవేశించి సుమారు 40, 41, 34 సంవత్సరాల పాటు ఉమ్మడి జిల్లాలో వివిధ హోదాల్లో పనిచేసి, విశేష సేవలు అందించి ఎస్సైలుగా, ఏఎస్సైగా పదవీవిరమణ పొందడం అభినందనీయమన్నారు. సుదీర్ఘ కాలం పాటు పోలీస్ శాఖకు సేవలు అందించుటకు సహాయ సహకారాలు అందించిన వారి

మిగతా 2లో

## కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్స్‌లో 28 వాహనాలు సీజ్



**పరవాడ, మే 31, మేజర్‌న్యూస్:** స్థానిక పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ బాల సూర్యరావు ఆధ్వర్యంలో ఎస్సైలు మల్లేశ్వరరావు, శ్యామలరావు మరియు పరవాడ సబ్ డివిజన్ సిబ్బందితో శుక్రవారం పోలీస్ స్టేషన్ ఎదురుగా గల జె.ఎన్.ఎన్.యు.ఆర్.ఎం కాలనీలో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించి సరైన ధ్రువీకరణ పత్రాలు లేని 28 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్న పరవాడ పోలీసులు.ఈ సందర్భంగా అధికారులు సంబంధిత గ్రామాల ప్రజలతో మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల ఫలితాలు వెలువడనున్న సందర్భంగా గ్రామాల్లో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా, ప్రశాంత వాతావరణంలో కౌంటింగ్ జరిగే విధంగా పటిష్ట భద్రత చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అసాంఘిక కార్యకలాపాల నియంత్రణకు, అనుమానస్పద వ్యక్తుల కదలికలు గుర్తించేందుకు, వాహన తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. రికార్డులు సక్రమంగా లేని వాహనాల పరిశీలించి, పత్రాలు సక్రమంగా ఉన్న వాహనాలను రిలీజ్ చేస్తామని, రికార్డులు సక్రమంగా లేని వాహనాలను సీజ్ చేసి, చట్టపరమైన చర్యలు చేపడతామని అధికారులు తెలిపారు. అనుమానస్పద వ్యక్తులపై నిఘా ఏర్పాటు చేసేందుకు ఎస్పీ గారి ఆదేశాలతో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ చేపట్టామన్నారు. ప్రజలు ఎటువంటి అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యక్రమాల్లో పాల్గొనరాదని ఈ సందర్భంగా అధికారులు హెచ్చరించారు. ఈ కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ లలో పరవాడ సబ్ డివిజన్ పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

### విధి నిర్వహణలో చూపిన క్రమ శిక్షణ
## అంకిత భావమే ఉన్నతంగా నిలిపింది

- ఆత్మీయ వీడ్కోలు సభలో - విజయనగరం జిల్లా అదనపు ఎస్పీ అస్మా ఫర్హీన్
- ఉద్యోగ విరమణ చేసిన ఎఎస్ఐ, ఇద్దరు ఎఆర్ హెచ్.సి.లు
- పోలీసుల సేవలను కొనియాడుతూ ఘనంగా "ఆత్మీయ వీడ్కోలు" పలికిన జిల్లా అదనపు ఎస్పీ అస్మా ఫర్హీన్



**విజయనగరం క్రైమ్, మే 31, మేజర్‌న్యూస్:** సుదీర్ఘ కాలం పోలీసుశాఖలో బాధ్యతాయుతంగా ఎంతో క్రమ శిక్షణతో విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ చేసిన (1) విజయనగరం 1వ పట్టణ ఎఎస్ఐ పుప్పాల సత్యన్నారాయణ (2) ఎఆర్ హెచ్.సి.లు ఇనకోటి నర్సింగరావు మరియు (3) తమ్మినైన పాపారావు లకు జిల్లా పోలీసుశాఖ తరుపున అదనపు ఎస్పీ శ్రీమతి అస్మా ఫర్హీన్ గారు జిల్లా పోలీసు కార్యాలయంలో శుక్రవారం ఘనంగా "ఆత్మీయ వీడ్కోలు" పలికారు. ఈ "ఆత్మీయ వీడ్కోలు" కార్యక్రమానికి జిల్లా అదనపు ఎస్పీ అస్మా ఫర్హీన్ గారు మాట్లాడుతూ - ఎఎస్ఐ పుప్పాల సత్యన్నారాయణ, ఎఆర్ హెచ్సీలు ఇనకోటి నర్సింగరావు, తమ్మినైన పాపారావులు పోలీసుశాఖకు సుదీర్ఘ కాలం నిస్వార్ధంగా సేవలందించి, పోలీసుశాఖకు మంచి పేరు తీసుకొని వచ్చారన్నారు. విధి నిర్వహణలో వారు చూపిన క్రమశిక్షణ, అంకిత భావమే వారిని పోలీసుశాఖలో ఉన్నతంగా నిలిపిందని, వారి

మిగతా 2లో

## కౌంటింగ్‌కు ఏర్పాట్లు పూర్తి

- రెండు ప్రదేశాల్లో ఓట్ల లెక్కింపు
- జిల్లాలో 144 సెక్షన్ అమల్లో ఉంది
- ప్రశాంతంగా కౌంటింగ్‌కు అంతా సహకరించాలి
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ నాగలక్ష్మి



**విజయనగరం బ్యూరో, మే 31, మేజర్‌న్యూస్:** ఓట్ల లెక్కింపునకు జిల్లాలో దాదాపు ఏర్పాట్లు పూర్తి అయ్యాయని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ నాగలక్ష్మి చెప్పారు. జెఎన్టియు జివి లో బొబ్బిలి, విజయనగరం, లెండి ఇంజనీరింగ్ కళాశాలలో చీపురుపల్లి, రాజాం, గజపతినగరం, ఎస్.కోట, నెల్లిమర్ల నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు జరుగుతుందని తెలిపారు. జిల్లాలో 144 సెక్షన్ అమల్లో ఉందన్నారు. జూన్ 6వ తేదీ వరకు జిల్లాలో ఎన్నికల కోడ్ అమల్లో ఉంటుందని, అప్పటివరకు ర్యాలీలు, ఊరేగింపులకు అనుమతి లేదని ఆమె స్పష్టం చేశారు. జూన్ 3 నుంచి 5వ తేదీ వరకు మద్యం షాపులను మూసివేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల ఏజెంట్లు కౌంటింగ్ కేంద్రంలో నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని లేదంటే ఆర్ఓల ద్వారా వారిపై చర్య తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని, కౌంటింగ్ ప్రక్రియ కూడా సజావుగా, శాంతియుతంగా పూర్తి చేసేందుకు ప్రతీఒక్కరూ సహకరించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. జిల్లాలో కౌంటింగ్ ప్రక్రియను పూర్తి చేసేందుకు చేసిన ఏర్పాట్లను, శుక్రవారం

మిగతా 2లో

### గొడవలకు దిగితే రౌడీషీట్,
## కొట్టుకుంటే హత్య కేసులు

### మధురవాడ ఎ. సి. పి. సునీల్



**తగరపువలస, మే 31, మేజర్‌న్యూస్:** ఎన్నికలు కౌంటింగ్ సందర్భంగా నిబంధనలు చాలా కఠినంగా ఉన్నాయని వీధుల్లో కొచ్చి గొడవలు పడితే రౌడీషీట్, చేత్తో కొట్టిన హత్య కేసు, మద్యం సీసాతో దొరికితే జైలుకి పంపడం జరుగుతుందని మధురవాడ ఏసిపి సునీల్ చెప్పారు. శుక్రవారం తగరపువలస లో ఓ కళ్యాణ మండపంలో భీమిలి మండల రాజకీయ నాయకులకు కౌంటింగ్ సందర్భంగా అనుసరించే పద్ధతులపై అవగాహన కల్పించారు. భీమిలి మండలం గొల్లల తాళ్ల వలసలో ఎన్నికలు ముందు జరిగిన సంఘటన సందర్భంగా భీమిలి మండలానికి స్పెషల్ ఫోర్స్ ను ఎన్నికల కమిషన్ పంపిస్తుందని, భీమిలి మండలానికి ప్రత్యేక ఏసీపి ని నియామకం జరిగిందని ఏసిపి సునీల్ చెప్పారు. నిబంధనలు చాలా కఠినంగా ఉన్నాయని 3 నుంచి 5వ తారీఖు వరకు 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, ఈ మూడు రోజులు మద్యం బంద్ అని చెప్పారు. కౌంటింగ్ సందర్భంగా ఊరేగింపులు, బాణాసంచా కాల్చడం నిషేధమని చెప్పారు. వాట్సాప్ లో రెచ్చగొట్టే మెసేజ్ లు పెట్టిన చర్యలు తప్పవు అన్నారు. గ్రామ పెద్దలు హుందాగా ఉండి, గొడవలు నివారించి పోలీసుల మనలల్ని పొందాలన్నారు. గ్రామాల్లో ఏదైనా జరిగితే సమాచారం అందించి పోలీసులకు సహకరిం చాలన్నారు. భీమిలి సి.ఐ. రమేష్ మాట్లాడుతూ భీమిలి మండలం ప్రజలు ఎన్నికల రోజున చాలా హుందాగా ప్రవర్తించారని, ఒక కేసు కూడా నమోదు కాలేదని అన్నారు. ఈ కార్యక్రమం లో ఎస్. ఐ. లు హరీష్, పైడిరాజు టి. డి. పి., వై ఆర్ సి. పి., జనసేన, కాంగ్రెస్ తదితర పార్టీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

## మర్డర్ కేసును చేదించిన పోలీసులు



**పాలకొండ, మే 31, మేజర్‌న్యూస్:** సీతంపేట మండలం పులిపుట్టి గ్రామ సమీపంలోని ఎర్ర చెరువు వద్ద కొద్ది రోజుల క్రితం జరిగిన గుర్తు తెలియని మహిళ మర్డర్ కేసును చెందించినట్లు డీ ఎస్పీ జి వి కృష్ణా రావు తెలిపారు. శుక్రవారం అయన కార్యాలయం లో విలేఖర్లు తో మాట్లాడారు. మహిళను దారుణంగా హత్య చేసినట్లు తెలిపారు. ఒడిస్సా రాష్ట్రానికి చెందిన జోసెఫ్ బుయాన్, మైకేల్ ఇరువురు

మిగతా 2లో

## ఓట్ల లెక్కింపుకు పకడ్బందీ ఏర్పాట్లు

**అరకులోయ, మే 31, మేజర్‌న్యూస్:** సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియను పకడ్బందీ ఏర్పాట్ల మధ్య చేపడుతున్నట్టు అరకులోయ ఎస్టీ రిజర్వుడ్ అసెంబ్లీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి, పాడేరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్ తెలిపారు. స్థానిక మండల రెవెన్యూ కార్యాలయంలో అరకులోయ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు, పలు రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, ఏజెంట్లతో

మిగతా 2లో



# లెక్కింపు వేళ.. విజయోత్సవ ర్యాలీలు, ఊరేగింపులొద్దు

(మొదటి పేజీ తరువాయి)

డా.ఎ. మల్లికార్జున పేర్కొన్నారు. ఫలితాల వెల్లడి నేపథ్యంలో అందరూ శాంతియుతంగా వ్యవహరించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా వ్యవహరించరాదని హెచ్చరించారు. విజేతలు గానీ, వారి అనుచరులు గానీ విజయోత్సవ ర్యాలీలు, ఊరేగింపులు నిర్వహించ దానికి వీలులేదని స్పష్టం చేశారు. పార్లమెంటు, శాసన సభకు జరిగిన సాధారణ ఎన్నికలు -2024 నేపథ్యంలో జూన్ 04వ తేదీన లెక్కింపు ప్రక్రియను శాంతియుతంగా నిర్వహించేందుకు, సంఘ విద్రోహ శక్తుల జోక్యాన్ని అరికట్టడానికి, శాంతి భద్రతలను కాపాడేందుకు అనుగుణంగా జిల్లాలో 144 సెక్షన్ విధించినట్లు గురువారం జారీ చేసిన ప్రత్యేక ఉత్తర్వుల్లో జిల్లా మేజిస్ట్రేట్, కలెక్టర్ పేర్కొన్నారు. విశాఖపట్టణం పార్లమెంట్, శాసనసభ ఎన్నికల కౌంటింగ్, ఫలితాల వెల్లడి సమయంలో శాంతి భద్రతల నిర్వహణ కోసం తన అధికార పరిధిలోని అన్ని నియోజకవర్గాలు ప్రాంతాలలో 1973 నాటి 144(2) సీఆర్పీసీ అమల్లో ఉంటుందని స్పష్టం చేశారు. 144 సెక్షన్ విధిస్తూ జిల్లా కలెక్టర్ జారీ చేసిన ప్రత్యేక ఉత్వర్వుల ప్రకారం ఈ కింద పేర్కొన్న చర్యలకు ఉపక్రమించరాదు. ఐదుగురు వ్యక్తులతో చట్టవిరుద్ధమైన సమావేశాలు ఉండకూడదు. విశాఖపట్నం జిల్లా అధికార పరిధి అంతటా ఏ విధంగానైనా ఆయుధాలు, మందుగుండు సామాగ్రిని బహిరంగంగా ప్రదర్శించకూడదు. కౌంటింగ్ ప్రాంగణానికి సమీపంలో ప్రభుత్వ విధులు నిర్వహించే అధీకృత సిబ్బంది మినహా ఇతరులెవరూ ఆయుధాలు కలిగి ఉండటానికి వీలులేదు. ఓట్ల లెక్కింపు, ఫలితాల ప్రకటన పూర్తయ్యే వరకు కౌంటింగ్ కేంద్రం ఆవరణలో ఎలాంటి ఊరేగింపు, నినాదాలు చేయడానికి, సంబరాలకు గానీ, పబ్లిక్ అడ్రస్ సిస్టం, లౌడ్స్పీకర్లు ఉపయోగించడానికి వీలులేదు. కౌంటింగ్ కేంద్రం నుంచి ఒక కిలోమీటరు పరిధిలో జెండాలు, లాఠీలు, మారణాయుధాలు, కర్రలు కలిగి ఉండానికి గానీ, ఊరేగింపులు లేదా పెద్ద సమావేశాలు నిర్వహించడానికి వీలులేదు. ఓట్ల లెక్కింపు రోజున రోడ్లు, బహిరంగ ప్రదేశాలలో బాణసంచా పేల్చడం, కాల్చడం పూర్తిగా నిషేధం. విశాఖపట్నం జిల్లాలో ఫలితాల ప్రకటన తర్వాత ఏ అభ్యర్థి/రాజకీయ-పార్టీల విజయోత్సవ ర్యాలీలు/ఊరే గింపులకు అనుమతి లేదు. సంబంధిత రిటర్నింగ్ అధికారి నుంచి ఎన్నికల ధృవీకరణ పత్రాన్ని స్వీకరించడానికి గెలిచిన అభ్యర్థి లేదా అతని/ఆమె అధీకృత ప్రతినిధితో పాటు ఇద్దరు వ్యక్తుల కంటే ఎక్కువ మందికి అనుమతి లేదు. కౌంటింగ్ ప్రాంగణంలోకి వాహనాలకు అనుమతి లేదు. మూడంచెల భద్రతా ప్రమాణాలకు లోబడి మూడవ లేయర్కు అవతలే నిలపాలి. కౌంటింగ్ హాల్ ప్రాంగణంలో వర్తించే షరతులు జిల్లా ఎన్నికల అధికారి, విశాఖపట్నం/సంబంధిత రిటర్నింగ్ అధికారి జారీ చేసిన చెల్లుబాటు అయ్యే ఐడీ కార్డులు/కార్ పాస్ ఉన్న వ్యక్తులు మాత్రమే ప్రాంగణంలోకి ప్రవేశించడానికి అనుమతి ఉంటుంది. కౌంటింగ్ కేంద్రం లోపలకు మొబైల్ ఫోన్ తీసుకెళ్లడానికి వీలులేదు. ఈ ఆర్డర్ 03.06.2024 నుంచి 06.06.2024 వరకు అమలులో ఉంటుంది. పైఉత్తర్వును ఉల్లంఘించిన ఏ వ్యక్తి అయినా, ఐపీసీలోని సెక్షన్ 188, ఇతర సంబంధిత చట్ట నిబంధనలకు అనుగుణంగా శిక్షార్హుడవుతాడు. వ్యక్తిగతంగా ఎవరికీ నోటీసు జారీ చేయరు కాబట్టి, ఎక్స్-పార్టీగా పరిగణిస్తారు. విశాఖపట్నం జిల్లా పోలీసు కమిషనర్ ఆధ్వర్యంలో పైఉత్తర్వులు సమర్థవంతంగా అమలవుతాయని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా.ఎ. మల్లికార్జున జారీ చేసిన ప్రత్యేక ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## విధి నిర్వహణలో చూపిన క్రమ శిక్షణ
# అంకిత భావమే ఉన్నతంగా నిలిపింది

(మొదటి పేజీ తరువాయి)

సేవలను కొనియాడారు. ఇరువురు వారి విధులను సక్రమంగా నిర్వహించడంతోపాటు, వారి పిల్లలను ఉన్నతంగా చదివించి, తమ కాళ్ళపై వారు నిలబడే విధంగా చేసారన్నారు. ఉద్యోగ విరమణ తరువాత ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి, కుటుంబంతో కొంత సమయాన్ని గడిపే విధంగా చూసుకోవాలని, సమాజానికి మంచి చేసేందుకు కృషి చెయ్యాల్సిందిగా జిల్లా అదనపు ఎస్పీ అస్మా ఫర్వీన్ సూచించారు. అనంతరం, ఉద్యోగ విరమణ చేసిన విజయనగరం విజయనగరం 1వ పట్టణ ఎఎస్ఐ పుప్పాల సత్యన్నారాయణ మరియు ఎఆర్ హెచ్సీ లు ఇనకోటి నర్సింగరావు మరియు తమ్మినైన పాపారావుల దంపతులను పోలీసుశాఖ తరుపున జిల్లా అదనపు ఎస్పీ శ్రీమతి అస్మా ఫర్వాన్ సాలువలు, నూతన వస్త్రాలు, పూలమాలలు, పండ్లు, గిఫ్ట్, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించి, "ఆత్మీయ వీడ్కోలు" పలికారు. అదేవిధంగా జిల్లా కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ తరుపున జిల్లా అదనపు ఎస్పీ జ్ఞాపికను, చెక్ ను అందజేసారు. ఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగులు వారి సర్వీసులో సహకరించిన అధికారులు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. పోలీసుశాఖ తరుపున అదనపు ఎస్పీతమకు "ఆత్మీయవీడ్కోలు" ను పలకడం, సన్మానించడం తమ జీవితంలో ఎన్నటికీ మరువలేమని జిల్లా అదనపు ఎస్పీ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ అదనపు ఎస్పీ ఎం.ఎం. సాలోమన్, డిఎస్పీ యూనివర్స్, విజయనగరం 1వపట్టణ సిఐ బి.వెంకటరావు, ఆర్ఐలు గోపాల నాయుడు, రమేష్ కుమార్, ఆర్ఎస్ఐలు సూర్యనారాయణ, తిరుపతిరావు, గోపాలరావు, మహేష్, గోపాలరావు, రామారావు, ముబారక్ అలీ, వర ప్రసాద్ మరియు ఉద్యోగ విరమణచేస్తున్న పోలీసు ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొని, ఉద్యోగవిరమణ చేస్తున్న ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలిపారు.

# కౌంటింగ్‌కు ఏర్పాట్లు పూర్తి

(మొదటి పేజీ తరువాయి)

కలెక్టరేట్ సమావేశమందిరంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో కలెక్టర్ నాగలక్ష్మి వివరించారు.

**రెండు చోట్ల లెక్కింపు కేంద్రాలు:**

జిల్లాలో అసెంబ్లీ, పార్లమెంట్ ఓట్ల లెక్కింపు కోసం రెండు కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగింది. లెండి ఇంజనీరింగ్ కళాశాలలో నెల్లిమర్ల, రాజాం, చీపురుపల్లి, ఎస్.కోట, గజపతినగరం తదితర 5 నియోజక వర్గాలకు సంబంధించి, అసెంబ్లీ మరియు పార్లమెంట్ సెగ్మెంట్లకు వేర్వేరుగా లెక్కింపు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. విజయనగరం, బొబ్బిలి అసెంబ్లీ నియోజకవర్గాలకు మరియు పార్లమెంట్ సెగ్మెంట్లకు సంబంధించిన కౌంటింగ్ కు జె ఎన్ టి యు గురజాడ విశ్వవిద్యాలయంలో ఏర్పాటు పూర్తి చేయడం జరిగింది.

**ఉదయం 8 గంటలకే ఓట్ల లెక్కింపు ప్రారంభం**

జూన్ 4 వ తేదీన ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభం అవుతుంది. ఆరోజు కౌంటింగ్ సిబ్బంది అంతా ఉదయం 6 గంటలకు, ఏజెంట్లు ఉదయం 7 గంటలకల్లా తమకు కేటాయించిన కేంద్రాలకు చేరుకోవాల్సి ఉంటుంది. మొదట పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు జరుగుతుంది, అరగంట తర్వాత ఈ వీ ఎం ల లెక్కింపు ప్రారంభం అవుతుంది. అన్నిచోట్లా అసెంబ్లీ, పార్లమెంట్ ఓట్ల కౌంటింగ్ కు వేర్వేరుగా లెక్కింపు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. విజయనగరం పార్లమెంటు స్థానం పరిధిలోని ఏడు నియోజకవర్గాల్లో (ఎచ్చెర్ల తో సహా) పార్లమెంటుకు పోలైన పోస్టల్ బ్యాలెట్లన్నీ లెండి ఇంజనీరింగ్ కళాశాలలోనే లెక్కించడం జరుగుతుంది. విశాఖ పార్లమెంటు స్థానం పరిధిలో ఉన్న ఎస్.కోట నియోజకవర్గంలో, ఎంపికి పోలైన పోస్టల్ బ్యాలెట్ మాత్రం విశాఖపట్నంలో లెక్కిస్తారు. అసెంబ్లీకి పోలైన పోస్టల్ బ్యాలెట్, ఈవిఎం ఓట్లను మాత్రం జిల్లాలోని ఆయా నియోజకవర్గాల కౌంటింగ్ కేంద్రాల్లోనే లెక్కిస్తారు.

**కౌంటింగ్ కేంద్రాలు :**

లెండి ఇంజనీరింగ్ కళాశాలలో: గజపతినగరం, రాజాం నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు మెకానికల్ బ్లాక్ లో, విజయనగరం పార్లమెంట్ పోస్టల్ ఓట్లతో పాటు నెల్లిమర్ల, చీపురుపల్లి, ఎస్.కోట నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు మెయిన్ బ్లాక్ లో జరుగుతుంది.

**టేబుళ్ల ఏర్పాటు:**

అసెంబ్లీ పోస్టల్ బాలెట్ ఓట్ల లెక్కింపు కోసం ఒక్కో కేంద్రంలో నాలుగు టేబుళ్లను ఏర్పాటు చేయడం జరిగింది. అదే విధంగా అన్ని నియోజక వర్గాల పార్లమెంట్ పోస్టల్ బాలెట్ ఓట్ల లెక్కింపు కోసం లెండి కళాశాల లెక్కింపు కేంద్రంలో 20 టేబుళ్లను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ.వీ.ఎం.ల ఓట్ల లెక్కింపు కేంద్రంలో వరుసకు ఏడు చొప్పున మొత్తం 14 టేబుళ్లు చొప్పున ఏర్పాటు చేయడం జరిగింది. ఏయే బ్లాక్ లలో ఏయే నియోజకవర్గాల లెక్కింపు జరుగుతుందో అందరికీ అర్ధం అయ్యేలా సైన్ బోర్డు లను తెలుగులో కూడా స్పష్టంగా ఏర్పాటు చేయడం జరిగింది.

**రౌండ్ల వారీగా ఓట్ల లెక్కింపు:**

పార్లమెంట్, అసెంబ్లీ కౌంటింగ్ కు ఒక్కో కేంద్రంలో 14 టేబుళ్ల చొప్పున ఏర్పాటుచేయడమైనది. అసెంబ్లీ, పార్లమెంట్ నియోజకవర్గాలకు సంబంధించి వేర్వేరుగా రాజాంకు 21 రౌండ్లు, బొబ్బిలికి 19, చీపురుపల్లి కి 19, గజపతినగరం కు 19, నెల్లిమర్ల కు 18, విజయనగరం కు 19, ఎస్.కోట కు 20 రౌండ్ల చొప్పున ఓట్ల లెక్కింపు జరుగుతుంది. అన్ని టేబుళ్ల వద్దా లెక్కింపు పూర్తయి, ఆ రౌండ్ ఫలితాలను ప్రకటించిన తరువాతే తదుపరి రౌండ్ ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుంది.

# ఓట్ల లెక్కింపుకు పకడ్బందీ ఏర్పాట్లు

(మొదటి పేజీ తరువాయి)

ప్రత్యేకంగా శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి అభిషేక్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ నియమ, నిబంధనలను పరిగణలోకి తీసుకొని ఓట్ల లెక్కింపు కోసం పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేశామన్నారు. ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకొని వచ్చే నెల 4వ తేదీ మంగళవారం ఓట్ల లెక్కింపు కార్యక్రమాన్ని చేపట్టనున్నట్టు ఆయన చెప్పారు. ఎన్నికల కమిషన్ నియమావళిని దృష్టిలో పెట్టుకొని ప్రతి రౌండ్లో వచ్చిన ఓట్లను లెక్కించి ఎప్పటికప్పుడు మీడియాకు సమాచారం అందజేస్తామన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు కోసం ప్రత్యేకంగా టేబుళ్లను, ఈవీఎంల లో నిక్షిప్తమై ఉన్న ఓట్లను సైతం లెక్కించేందుకు అవసరమైన14 టేబుళ్లను ఏర్పాటు చేసినట్టు ఆయన తెలిపారు. ఈ మేరకు ఓట్లు లెక్కింపు ప్రక్రియ సజావుగా జరిగేలా అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులు సహకరించాలని రిటర్నింగ్ అధికారి, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి అభిషేక్ కోరారు. ఈ సమావేశంలో అరకులోయ అసెంబ్లీ నియోజకవర్గం అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు సుధాకర్,సోమేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# ఎగ్జిట్ పోల్స్‌పై అంతా టెన్షన్..!

(మొదటి పేజీ తరువాయి)

ఫలితం కన్నా ముందుగానే ఎగ్జిట్ పోల్స్ రానుండడంతో ఈ ఫలితాలు ఎలా ఉంటా యన్నదానిపై సర్వత్రా ఆందోళన వ్యక్తమవు తోంది.

ఎన్నికల ఫలితాలు అచ్చుగుద్దినట్టు చెప్పలేకపోయినా మెజార్టీ స్థానాలను మాత్రం ఎగ్జిట్ పోల్స్ కచ్చితంగా సూచిస్తాయి. ఎగ్జిట్ పోల్స్ అంటే అందుకే విశ్వాసం ప్రజల్లో పెరిగింది. ముఖ్యంగా ఈ పోల్స్‌ను ముఖ్యమైన మీడియా సంస్థలే చేపట్టనుండ డంతో ఎంతో కొంత వాస్తవం ఉంటుందనేది ఓటర్ల నమ్మకం. అందుకు తగ్గట్టుగానే ఎగ్జిట్ పోల్స్ ప్రకటనలు కూడా ఉంటున్నాయి.

**క్రాస్ ఓటింగ్ జరిగిందా...!**

అయితే గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ సారి క్రాస్ ఓటింగ్ జరిగిందనేది మాత్రం అందరి నోటా వినిపిస్తోంది. అయితే ఈ క్రాస్ ఎవరికి ప్లస్ అవుతుందోనన్న బెంగ అందరిలోనూ ఉంది. ఎగ్జిట్ పోల్స్‌లో ఫలితం ఎవరి పక్షాన వస్తుందోనని కూడా అంతా ఎదురు చూస్తున్నారు. ఎగ్జిట్ పోల్స్ దగ్గరగానే అసలు ఫలితాలు ఉంటాయన్న దానిపై అందరిలోనూ విశ్వాసం పెరుగుతోంది. అందుకే శనివారం రానున్న ఎగ్జిట్ పోల్స్ కోసం అంతలా ఎదురుచూస్తున్నారు. ఈ ఎగ్జిట్ పోల్స్ వస్తున్నాయన్న సమాచారంతో అభ్యర్థుల్లో టెన్షన్ పెరుగుతోంది. ఎన్ని సంస్థలు తమ పేరును సూచిస్తాయోనన్న భయంతో పరిస్థితిని అంచనా వేస్తున్నారు. ఇప్పటికే తన అనుయాయులందరినీ ఎగ్జిట్ పోల్స్ ప్రకటించే సమయానికి రావాలని శుక్రవారమే కబురు పంపించారు. అందుకు తగ్గట్టుగానే అభ్యర్థుల క్యాంపు కార్యాలయాల్లో ఏర్పాట్లు చేసుకున్నారు. ఓటర్లు మాత్రం ఎవరి పక్షాన చెప్పినా ఒరిగేదేమీ లేదనే ధోరణిలో ఉన్నారు.

## నిబద్ధత సమయస్ఫూర్తి
# విజయానికి సోపానాలు
### జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి



**అనకాపల్లి ప్రతినిధి, మే 31, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ అధికారి విజయవంతంగా విధినిర్వహణ సాగించాలంటే వృత్తి పట్ల నిబద్ధత సమయస్ఫూర్తి కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి అన్నారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ ఏ హేమంత్ ,డి పి ఆర్ ఓ డి .సాయి బాబా ల పదవీ విరమణ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ హేమంత్ శాఖాపరమైన కార్యక్రమాలు కాకుండా అనేక విషయాలలో తనకు సలహాలు సూచనలు ఇచ్చేవారని, ఆయన అనుభవాలను తెలుసుకొని ఎన్నో విషయాలు నేర్చుకున్నానని చెప్పారు. డిపిఆర్ఓ సాయిబాబా విలేకరులతో సత్సంబంధాలు నెరపుతూ యంత్రాంగానికి ఎంతగానో తోడ్పడ్డారని చెప్పారు. వీరిలా జిల్లా కలెక్టర్ కు సలహాలు, సహాయ సహకారాలు అధికారుల నుండి ఉన్నట్లయితే జిల్లా కలెక్టర్ సునాయాసంగా విజయవంతం అవుతారని చెప్పారు. అనంతరం వారి ఇరువురిని జిల్లా కలెక్టర్ వివిధ శాఖల అధికారులు ఘనంగా సత్కరించారు. అంతకుముందు సన్మాన గ్రహీతల నుద్దేశించి జి రామారావు ,డ్వామా పిడి ఈ.సందీప్, జెడ్పి సీఈఓ పోల్ నాయుడు, ఏపీఎంఐపి అధికారి జీవీ లక్ష్మి, బీసీ డబ్ల్యూ ఓ రాజేశ్వరి, ఏ టి డబ్ల్యూ ఓ నాగ శిరీష మాట్లాడారు. అనంతరం సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ తమ అనుభవాలను తెలియ చేశారు. కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి బి దయానిధి వివిధ శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# వడదెబ్బతో ఒకరు మృతి



**మక్కువ, మే 31, మేజర్‌న్యూస్:** మన్యం జిల్లా మక్కువ మండలంలోని చెముడు గ్రామానికి చెందిన కరణం కూర్మినాయుడు (67) వడ దెబ్బకు గురై మృతి చెందారు. వివరాల్లోకి వెళితే శుక్రవారం ఉదయం పొలంలో పని చేస్తుండగా ఆయన మృతి చెందారు. కుటుంబ సభ్యులు, యింటి పెద్ద దిక్కు పోవడంతో బోరున విలపించారు. ప్రభుత్వం తమ గోడును వినిపించుకొని కుటుంబాన్ని ఆదుకోవాలని కోరేరు. ఎండలు రోజు రోజుకూ అధికమవ్వడంతో ప్రజలు నానా యిబ్బందులు గురౌతున్నారు. ఇదిలా ఉండగా వృద్ధులు చిన్నారుల పరిస్థితితైతే మరీ దయానీయంగా మారిందని, ప్రజలు వాపోతున్నారు.

## పదవీ విరమణ పొందిన
# ఎస్పైలకు ఆత్మీయ వీడ్కోలు

(మొదటి పేజీ తరువాయి)

కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. పదవీ విరమణ తరువాత జీవితాన్ని కుటుంబ సభ్యులతో సంతోషంగా గడుపుతూ, ఆరోగ్యం పై దృష్టి సారిస్తూ ఆనందంగా గడపాలని కాంక్షించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు బి.విజయభాస్కర్, పి.సత్యనారాయణ రావు, ఎస్.బి డీఎస్పీ బి.అప్పారావు, ఏ.ఓ బి.శారద, ఇన్స్పెక్టర్లు చంద్రశేఖర్, సతీష్, గణేష్, ఇతర అధికారులు సిబ్బంది పదవీ విరమణ పొందిన పోలీసు అధికారుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మర్డర్ కేసును చేదించిన పోలీసులు

(మొదటి పేజీ తరువాయి)

స్నేహితులు. జోసెఫ్ భుయాన్,మైకేల్ కు ఎర వేసి తన వద్ద క్వాయిన్ వుందని అమ్ముతానని చెప్పి లక్ష రూపాయలు తీసుకుని తను కడుతున్న గృహమునకు పెట్టుబడిగా పెట్టాడు. మైకేల్ కాయిన్ అడగగా, కాయిన్ ఇవ్వకపోగా తనను హత్య చేశాడు. హత్య అనంతరం మైకేల్ భార్య రూట్ భుయాన్ వలన తను పోలీసులకు దొరుకుపోతానని,తనను కూడా హత్య చేసేందుకు ఎత్నించి సీతంపేట మండలం పులుపుట్టి గ్రామ సమీపంలోని ఎర్ర చెరువు వద్దకు మహిళలను తీసుకువచ్చి కత్తితో దారుణంగా హత్య చేశాడు. రూట్ భుయాన్ మహిళను హత్య చేసి అనంతరం పరారయ్యాడు. అప్పటినుంచి గాలిస్తున్న పోలీసులు కేసులు చేదించారు. కేసును చేదించడంలో కీలక పాత్ర వహించి ఒక మర్డర్ కేసు కు వెళితే రెండో మర్డర్ కేసు కూడా చేదించడం జరిగింది. రెండు హత్యలను తానే చేసినట్లు ముద్దాయి జోసఫ్ బుయాన్ ఒప్పుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ రెండు హత్యలకు జోసెఫ్బు యాన్ వాడిన కత్తి, చీటింగ్ కి ఉపయోగించిన కాయిన్, మైకేల్ వద్ద తీసుకున్న లక్ష రూపాయలను పోలీసులు మీడియా సమక్షంలో నేరస్థుడితో పాటు ప్రవేశపెట్టారు. మర్డర్ కేసు కు సంబంధించి మీడియా సమావేశంలో పాల్గొన్న పాలకొండ డిఎస్పి జివి కృష్ణారావు మాట్లాడుతూ... కాయిన్ కి సంబంధించి చీటింగ్ వ్యాపారం జరిగింది. ఈ చీటింగ్ కి సంబంధించి ఇరువురిని జోసెఫ్ బుయాన్ హత్య చేసాడని, ముద్దాయిన అదుపులోకి తీసుకున్నా మని, ముద్దాయిని కోర్టుకి హాజరు పరిచి రిమాండ్కు పంపుతున్నామని డి.ఎస్.పి తెలిపారు. ప్రజలు ఎవరూ కూడా ఇటువంటి చీటింగ్ లను నమ్మొద్దని, గుర్తు తెలియని వ్యక్తులను కూడా నమ్మవద్దని, డిఎస్పి తెలిపారు. ఈకేసుకు సంబందించి కీలక పాత్ర వహించిన పోలీసులు మరియు క్రైమ్ పోలీసులకు డి.ఎస్.పి అబినందనలు తెలియజేసారు. ఈ రెండు మర్డర్ కేసులను చేదించడంలో ఒడిస్సా రాష్ట్రం కు వెళ్లి కేసును చేదించి చాకచక్యంగా ముద్దాయిన తీసుకురావడంలో కీలక పాత్ర వహించిన పాలకొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం చంద్రమౌళి కు విశాఖ రేంజ్ డీఐజీ విశాల్ గున్ని , పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాలకొండ సి ఐ చంద్రమౌళి, పాలకొండ, సీతంపేట ఎస్సై లు ప్రశాంత్ కుమార్, గణేష్ నాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా హనుమాన్ జయంతి మహోత్సవం
### నేడు అన్నప్రసాద వితరణ కార్యక్రమం



**నరసన్నపేట, మే 31, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలోని పెద్దపేట వీధిలోగల శ్రీ శ్రీ శ్రీ శక్తి ఆంజనేయ స్వామి దేవస్థానం నందు హనుమాన్ జయంతి సందర్భంగా ప్రత్యేక పూజ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం హనుమాన్ శోభాయాత్రను నిర్వహించారు. స్థానిక పెద్దపేట వీధి నుండి బయలు దేరిన స్వామి శోభాయాత్ర పంచాయతీ ఆఫీస్, జోగిపేట జంక్షన్ మీదుగా ఆసుపత్రి, నేతాజీ వీధి, మెయిన్ రోడ్ మీదుగా ఆంజనేయ స్వామి ఆలయంనకు చేరుకుంది. ఈ యాత్రలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. శనివారం హనుమాన్ జయంతి సందర్భంగా ప్రత్యేక పూజా ఏర్పాటు చేసినట్లు కమిటీ ప్రతినిధులు తెలియజేశారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన స్వామివారి తీర్థ ప్రసాదాలను, అన్నదాన కార్యక్రమాన్ని స్వీకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని ఆలయ కమిటీ పెద్దలు విజ్ఞప్తి చేశారు.

## రెండు రాష్ట్రాల్లో 10లోపు
# ర్యాంకుల సాధించిన చైతన్య



**ఆనందపురం, మే 31, మేజర్‌న్యూస్:** ఈసెట్‌లో చైతన్యకు, తెలంగాణలో, 113 మార్కులతో5 వా ర్యాంకు ఆంధ్రాలో ఏడవ ర్యాంకు, సాధించిన చైతన్య ఆనందపురం మండలం శొంఠ్యాం పంచాయతీ, గుమ్మడి వారి పాలెం కు చెందిన, గొలజానాచైతన్య కుమార్ కు, ఏపీ ఈసెట్ లో 145 మార్కులతో రాష్ట్రస్థాయిలో ఏడవ ర్యాంకు సాధిం చాడు, చైతన్య సాధారణ మధ్యతరగతి కుటుంబంలో జన్మించి, తల్లిదండ్రుల, గొలజాన రవిలక్ష్మి ల ప్రోత్సాహముతో, కష్టపడి చదివాడు చైతన్య కంచరపాలెం ప్రభుత్వ, పాలిటెక్నిక్, కళాశాలలో కెమికల్ ఇంజనీరింగ్లొలా డిప్లమా, పూర్తి చేశాడు, చైతన్యను కళాశాల ప్రిన్సిపాల్ , కె.వి రమణ, చైతన్య తల్లిదండ్రులు అభినందించారు.

## నేడు కొల్లివానిపాలెంలో
# హనుమాన్ జయంతి వేడుకలు



**దేవరాపల్లి, మే 31, మేజర్‌న్యూస్:** మండలంలోని రైవాడ పంచాయతీ శివారు కొల్లివానిపాలెం గ్రామంలో శనివారం (నేడు) హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడానికి కొల్లివానిపాలెం గ్రామస్తులు ఏర్పాటు చేస్తున్నారు. ఉదయం 5 గంటల నుంచి అభయాంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, పంచామృత అభిషేకాలు శ్రీ లక్ష్మీపతి శర్మ ఆధ్వర్యంలో జరుగుతాయి అన్నారు. స్వామి వారి జయంతి రోజు పుర ప్రజలు అందరూ కలిసి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసుకోవాలని వారు కోరారు. అనంతరం మధ్యాహ్నం 12 గంటల నుంచి భారీ అన్న సంతర్పణ కార్యక్రమం జరుగుతుందని ఈ కార్యక్రమంలో భక్తులందరూ పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించాలని గ్రామస్తులు కోరారు.

# జైళ్ళను పరిశీలించిన జిల్లా జడ్జి



**నరసన్నపేట, మే 31, మేజర్‌న్యూస్:** జాతీయ లీగల్ సర్వీసెస్ అథారిటీ మరియు ఏపీ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆదేశముల మేరకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి అధ్యక్షులు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ శ్రీకాకుళం జునాయిద్ అహ్మద్ మౌలానా శుక్రవారం అంపోలు లో గల జిల్లా జైలును మరియు నరసన్నపేటలో గల సబ్ జైలును పరిశీలించారు. ఈ సందర్భంగా 2 జైళ్ల యొక్క పరిసరాల పరిశుభ్రత మరియు వాటి యొక్క లివింగ్ కండిషన్, జైల్లో సదుపాయాలను పరిశీలించి ఈ రెండు జైల్లో గల ముద్దాయిలు అందరినీ పేరు పేరునా వారి యొక్క యోగక్షేమములనుఅడిగి తెలుసుకున్నారు. వైద్య సదుపాయ ములు, పరిశుభ్రతను గురించి చర్చించారు. ఈ పరిశీలనలో నరసన్నపేట న్యాయ స్థానం న్యాయమూర్తి సిహెచ్. హరిప్రియ, జిల్లా జైలు జైలర్, డిప్యూటీ జైలర్ మిగిలిన అధికారకజిల్లా జైలు సిబ్బంది,, సూపరింటెండెంట్ సబ్ జైలు, డాక్టర్లు, చైర్మన్, మండల న్యాయ సేవా సంఘం, మొదలగు పాల్గొన్నారు.

# అంతర్జాలంలో మాయాజాలం చేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్

### సమగ్ర దర్యాప్తు చేపట్టాలని కోరుతున్న గ్రామస్తులు

**బొబ్బిలి, మే 31, మేజర్‌న్యూస్:** అంతర్జాలంలో మాయాజాలం చేస్తున్న కమ్మ వలస ఫీల్డ్ అసిస్టెంట్ పై విచారణ చేపట్టాలని గ్రామస్తులు సంబంధించిన అధికారులు ను కోరుతున్నారు. ఈ మేరకు మహాత్మా గాంధీ నేషనల్ రూరల్ ఎంప్లాయిమెంట్ స్కీం లో భాగంగా ఎంప్లాయిస్ కు ప్రతి దినం హాజరవేయు నిమిత్తము పలు అక్రమాలు జరిగాయని ఆరోపించారు. మహాత్మా గాంధీ నేషనల్ రూరల్ ఎంప్లాయిమెంట్ ఎంప్లాయిస్లను కొంతమందిని మేట్ లుగా నియమిస్తూ వారికి యూజర్ ఐడి పాస్వర్డ్ ఇచ్చి వారి ద్వారా నేషనల్ రూరల్ ఎంప్లాయిమెంట్ ఎంప్లాయిస్‌కు ప్రతి దినం హాజరు వేయు తరుణంలో మహాత్మా గాంధీ నేషనల్ రూరల్ ఎంప్లాయిమెంట్ స్కీంలో భాగంగా అక్రమాలు జరిగాయని చెప్పారు. విజయనగరం జిల్లా బొబ్బిలి మండలం కమ్మ వలస గ్రామపంచాయతీ మహాత్మా గాంధీ నేషనల్ రూరల్ ఎంప్లాయిమెంట్ స్కీం ఫీల్డ్ అసిస్టెంట్ కోటిపల్లి అప్పారావు మేట్‌లకు ఇచ్చిన యూజర్ ఐడి పాస్వర్డ్ లను వేరే వాళ్లకు ఇచ్చి తప్పుడు హాజరులను వేసి మేట్ లను తప్పు పట్టే విధంగా ప్రవర్తిస్తూ ఉన్నారు. మరియు మేట్ లకు ఇచ్చిన యూజర్ ఐడి పాస్వర్డ్ లను ప్రతి దినం ఏ మొబైల్ ద్వారా ఏ సిమ్ కార్డు ద్వారా ఏ మొబైల్ ఐఎంఈఐ నెంబర్ ద్వారా హాజరు వెళుతుందో దీనిపై సమగ్ర దర్యాప్తు చేయించి తప్పు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటారని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు. ఈ విధముగా జరిగితే గ్రామంలో ప్రశాంతత వాతావరణం కోల్పోతుందని ముందుగా గ్రామములో ఉన్న గ్రామ ప్రజలు చెబుతున్నారు.

# 2 నుంచి బాబా ఆలయ వార్షికోత్సవములు
### ఆలయ చైర్మన్ బి.వి రమణ కుమార్, ఉదయ్ లక్ష్మి



**ఆరిలోవ, మే 31, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ 9వ వార్డు, సంజయ్ గాంధీ కాలనీ లో వెలసిన విశాఖ షిరిడి సాయి బాబా వార్షికోత్సవ వేడుకలు విశాఖ శిరిడి సాయి సంస్థాన్ ఆధ్వర్యంలో జూన్ 2 నుంచి మూడు రోజులు పాటు అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు ఆలయ చైర్మన్ బి.వి రమణ కుమార్ ఐ.పి.ఎస్ (రిటైర్డ్), ప్రెసిడెంట్ బి. ఉదయలక్ష్మి ఐ ఏ ఎస్ ( రిటైర్డ్ ) తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం సాయిబాబా ఆలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రమణ కుమార్ మాట్లాడుతూ గతంలో ఇక్కడ మా ఇల్లు ఉండేదని మాకు సాయిబాబా కల లో కనిపించి తన మందిరం నిర్మించమని చెప్పడంతో మా సొంత నిధులతో నిర్మాణాన్ని చేపట్టామని చెప్పారు. భక్తులు బాబాను దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించవలసిందిగా కోరారు. ఆహ్వానం మేరకు భారత ప్రభుత్వ విధానకర్త, ప్రధాని పూర్వ సలహాదారులు బ్రిజ్ కిషోర్ ను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఎగ్జిక్యూటివ్ మెంబర్ వర్ష దేశయ్, నరసింహారావు, స్థానిక నాయకులు బోని దిలీప్, ఆలయ ప్రధాన అర్చకులు సాయి శర్మ, తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగ పిల్లలను పాఠశాలలో చేర్పించండి
### జిల్లా విద్యాశాఖాధికారి ప్రేమ్ కుమార్

**విజయనగరం కలెక్టరేట్, మే 31, మేజర్‌న్యూస్:** బడి ఈడు గల దివ్యాంగ పిల్లలను పాఠశాలలో చేర్పించాలని జిల్లా విద్యాశాఖాధికారి ఎన్. ప్రేమ్ కుమార్ కోరారు. విద్యాశాఖ - సమగ్ర శిక్షా ఆధ్వర్యంలో బడి ఈడు, బడి బయట గల దివ్యాంగ పిల్లలను పాఠశాలలో చేర్పించేందుకు మే 1 వ తేదీ నుండి జూన్ 9వ తేదీ వరకు జిల్లాలో ఎన్రోల్మెంట్ డ్రైవ్ కార్యక్రమం జరుగుతోంది. ఇందులో భాగంగా శుక్రవారం విజయనగరం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వివిధ వార్డులలో 12 మండలాలకు చెందిన సహిత విద్య ఉపాధ్యాయులు (ఐఈఆర్పీలు) 7 బృందాలుగా ఏర్పడి ఎన్రోల్మెంట్ డ్రైవ్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని డిఈఓ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పలువురు తల్లీదండ్రులను కలిసి తమ దివ్యాంగ పిల్లలను పాఠశాలలకు పంపించాలని కోరారు. ఈ పిల్లల కోసం పాఠశాలలో వారి అవసరాలు మేరకు రైలింగ్ ర్యాంపులు, ఫ్రెండ్లీ టాయిలెట్లు, బోధనోపకరణాలు, ప్రత్యేక ఉపాధ్యాయులు వంటి అనేక సౌకర్యాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. అలాగే జిల్లా కేంద్రంతో పాటు ప్రతి మండలం కేంద్రంలో దివ్యాంగ పిల్లల కోసం భవిత కేంద్రం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇక్కడ ఈ పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పేందుకు ఇద్దరు ప్రత్యేక ఉపాధ్యాయులు ఉంటారని చెప్పారు. అలాగే ఇక్కడ శారీరక వైకల్యాలు ఉన్న పిల్లలకు ఫిజియోథెరపీ కార్యక్రమం



జరుగుతుందని తెలిపారు. అలాగే భవిత కేంద్రం, పాఠశాలలకు వచ్చే దివ్యాంగ విద్యార్థులకు ఉపకారవేతనాలు, ఉపకరణాలు కూడా అందిస్తున్నట్లు తెలియజేశారు. దివ్యాంగ విద్యార్థులకు అందిస్తున్న ఈ సంక్షేమ కార్యక్రమాలను తల్లీదండ్రులు వినియోగించుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి కోరారు. ఈ ప్రత్యేక ఎన్రోల్మెంట్ డ్రైవ్ లో కొత్తగా 70 మంది బడి ఈడు, బడి బయట గల దివ్యాంగ పిల్లలను గుర్తించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా సహిత విద్య కోఆర్డినేటర్ ఎస్. సూర్యారావు, సహాయం కోఆర్డినేటర్ ఎం. భారతి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు సహిత విద్య ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రైజం 10 వారాంతపు సమీక్ష సమావేశం



**సితంపేట, మే 23 మేజర్‌న్యూస్:** వెలుగు సమావేశ మందిరంలో ప్రైజం 10 వారాంతపు సమీక్ష సమావేశం శుక్రవారం నిర్వహించడం అయినది. ఐసీడీఎస్ పీఓ రంగలక్ష్మి, డి అర్ డి ఏ పి ఎం విజయకుమారి, ఈ ఒ అర్ డి సత్యం, మెడికల్ ఆఫీసర్ చాందిని, మెడికల్ ఆఫీసర్ సత్యవేణి వెలుగు సిసి ఐ సి డి ఎస్ సూపర్వై జర్లు, సచివాలయ మహిళా పోలీసులు సమావేశంలో పాల్గొన్నారు. మూడో కాన్పు లేదా అంతకన్నా ఎక్కువ కాన్పులు ఉన్న గర్భిణీలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి అని ఆదేశించడం అయినది. అంగన్వాడీ టీచర్లు, మహిళా పోలీసులు, స్వయం శక్తి గ్రూపు సభ్యులు సమన్వయంతో గర్భిణీలు బాలింతలు ఆరోగ్యంగా ఉండేటట్టు చూసుకోవాలి అని ఆదేశించడం అయినదని ఎంపిడిఒ గీతాంజలి తెలి.

## అనకాపల్లి జిల్లా డివిజనల్ పిఆర్వో సాయిబాబా పదవి విరమణ



**అనకాపల్లి ప్రతినిధి, మే 31, మేజర్‌న్యూస్:** రాష్ట్ర సమాచార పౌరసంబంధాల శాఖలో సుదీర్ఘకాలం పనిచేసి అత్యుత్తమ సేవలు అందజేయడం తో పాటు మెరుగైన ప్రజా సంబంధాలు నిర్వహించి అందరి అభిమానాన్ని విశేషం గా చూరగొన్న అనకాపల్లి డివిజనల్ పీ.ఆర్.ఓ దశమంతరావు సాయిబాబా పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా పలువురు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఉద్యోగ బాధ్యతలు ను ఎంతో బాధ్యత యుతం గా నిర్వహించి అందరి మన్ననలు అందుకున్నారని అంటూ ఆయన శేష జీవితం ప్రశాంతంగా సుఖ సంతోషాలతో సాగాలని పలువురు కోరుకుంటున్నారు. కాగా అనకాపల్లి జిల్లా ఏర్పడిన తర్వాత కొత్తగా డిపిఆర్ఓ కార్యాలయంలో డివిజనల్ పిఆర్ఓగా ఉంటూ సాయిబాబా జిల్లాలో అనేక పత్రిక అధిపతులు, పత్రిక ప్రతినిధులు, సాధారణ విలేకరులతో ఎంతో స మరస్య పూర్వకంగా వ్యవహరిస్తూ పెద్దతరహాగా వారితో కలిసి పోతూ అందరితో సరదాగా ఉంటూ ప్రతి ప్రభుత్వ కార్యక్రమాన్ని పత్రికలు, టీవీ చానల్స్ ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు అత్యంత కృషి చేశారు. కార్యాలయంకు ఎవరు వెళ్లిన ఎంతో ఆప్యాయంగా పలకరింపుతో ప్రారంభించి వారి పనులు చేసి పెట్టి పంపే విధంగా ఆయన వ్యవహార శైలి ఎన్నటికీ మర్చిపోలేని ది అంటూ అనేకమంది అంటున్నారు. ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ సాధారణమైనప్పటికీని డివిజనల్ పిఆర్ఓగా సాయిబాబా మాత్రం చివరగా పనిచేసిన అనకాపల్లి జిల్లాలో ప్రతి ఒక్క పాత్రికేయుని మదిలో చిరస్థాయిగా నిలిచిపోయే వ్యక్తిగా గుర్తింపు పొందారు. జిల్లా కలెక్టర్ మొదలుకుని కార్యాలయంలో కిందిస్థాయి ఉద్యోగుల వరకు సాయిబాబాకు ఎన్నో ప్రశంసలు లభించాయి. అనకాపల్లి జిల్లాలో ఏ ప్రభుత్వ కార్యక్రమం అయన, ఎంత రాత్రి అయినా సరే ఆ కార్యక్రమం యొక్క వివరాలను పత్రికలకు, టీవీ చానల్స్ కు ఆయనే స్వయంగా తయారు చేసి పంపించి ఎందరో పత్రికా ప్రతినిధులకు ఆదర్శవంతంగా నిలిచారు. పత్రికా విలేకరులలో చిన్న పెద్ద తేడా లేకుండా అందరితో కలిసి కట్టుగా పోయే మనస్తత్వం ఉన్న సాయిబాబా ఇక డిపిఆర్ఓ కార్యాలయంలో విధుల్లో ఉండరు అనే విషయాన్ని కొన్ని రోజులపాటు మరిచిపోలేని విధంగా ఉంటుంది.

## ఇంటి వద్దకే పింఛన్లు అందించాలి

### సారవకోట మండలం టీడీపీ అధ్యక్షులు కత్తి'రి వెంకటరమణ



**సారవకోట, మే 31, మేజర్‌న్యూస్:** వాలంటీర్లు లేనప్పుడు పింఛన్లు పంపిణీ జరగలేదా...? సారవకోట మండల టిడిపి అధ్యక్షులు కత్తిరి వెంకటరమణ జూన్ నెల కు సంబంధించి ప్రతీ లబ్ధిదారునికి సామాజిక భద్రత పింఛన్లను ఇంటివద్దకే ఇవ్వాలని సారవకోట మండల టీడీపీ అధ్యక్షులు కత్తిరి వెంకటరమణ విజ్ఞప్తి చేసారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ శ్రీకాకు ళం జిల్లాలో పింఛన్లను లబ్ధిదారులకు ఇంటింటికి ఇవ్వకపోవడంతో వారి అవస్థలు వర్ణనాతీతం అన్నారు. చాలా ప్రాంతాలకు చెందిన లబ్ధిదారులు సుదూర ప్రాంతాల నుండి బ్యాంకులకు వెళ్లి పడిగాపులు కాయాల్సి వస్తుందన్నారు. అంతే కాకుండా ప్రస్తుతం మండుతున్న ఎండలకు వృద్ధులు వడదెబ్బకు లోనయ్యే ప్రమాదం ఉందన్నారు. రెవెన్యూ, పంచాయతీ, సచివాలయ ఉద్యోగులను ఉపయోగించి ఇంటింటికి ప్రతి ఒక్క లబ్ధిదారునికి జూన్ నెల పింఛన్లను పంపిణీ చేయాలన్నారు. గతంలో సచివాలయ వ్యవస్థ లేనప్పుడు, వాలంటీర్లు లేనప్పుడు సామాజిక భద్రత పెన్షన్లు పంపిణీ జరగలేదా...? అని ప్రశ్నించారు. ప్రజలకు మేలు చేయాలన్న దృక్పథం లేకుండా ప్రభుత్వ అధికారులు వ్యవహరించడం సరికాదన్నారు. లబ్ధిదారులకు ఇబ్బంది కలిగించే ఏ పాలనైనా అది బలహీనమే అన్నారు. సామాజిక భద్రత పింఛన్లు పంపిణీ విషయంలో ప్రభుత్వం విఫలమైందని ఆయన ఆరోపించారు. ఈ విషయంలో ఎన్నికల కమిషన్ ప్రత్యేకంగా భావించి లబ్ధిదారుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్క లబ్ధిదారుడికి ఇంటింటికి పింఛన్లు అందజేసేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలని సారవకోట మండల టీడీపీ అధ్యక్షులు కత్తిరి వెంకటరమణ విజ్ఞప్తి చేశారు.

## కామ్రేడ్ దేముడు బాబు కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలి



**కే కోటపాడు, మే 31, మేజర్‌న్యూస్:** సూరెడ్డిపాలెం గ్రామంలో సిపిఎం పార్టీ సీనియర్ కామ్రేడ్ వనం సూర్యనారాయణ అబ్బాయి వనము దేవుడు బాబు గుండెపోటు వలన ఇటీవల మరణించారు,మరణించిన కుటుంబాన్ని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి కే .లోకనాథం, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏం .అప్పలరాజు, సిపిఎం పార్టీ మండల నాయకులు ఎర్ర దేవుడు, సిఐటియు మండల కార్యదర్శి,ఈర్లే నాయుడు బాబు, ప్రజాశక్తి మేనేజర్ వెంకటేశ్వరరావు, పరామర్శించి ప్రభుత్వం ఆ కుటుంబాన్ని ఆదుకోవాలనికోరారు.

## నేలబావిలో పడి వ్యక్తి దుర్మరణం



**కే .కోటపాడు, మే 31, మేజర్‌న్యూస్:** సెల్ ఫోన్ మాట్లాడుతూ పరాకుగా నడు స్తూ, నేల బావిలో పడి దుర్మర ణం పాలైన వ్యక్తి ఉదంతం ఇది. మండల కేంద్రం కే. కోటపాడు బస్టాండ్ వద్ద అదే గ్రామానికి చెందిన బర్ల వెంకటరమణ ఏలియాస్ కరక్కాయ (55) గురువారం రాత్రి ఎనిమిది గంటల సమయంలో పానీ పూరి తిని అంతలో ఫోన్ రావడంతో అటువైపుగా నడుస్తూ మాట్లాడుకుంటూ వెళ్ళాడు. దిగువ నున్న నేలబావుని చూడకుండా అందులో పడి దుర్మరణం పాలయ్యాడు. అతన్ని రక్షించాలనుకున్న మరో వ్యక్తి బావిలోకి దిగి విషవాయువుల ప్రభావంతో స్పృహ కోల్పోవడంతో గ్రామస్తులు స్థానిక ఆసుపత్రిలో వైద్య సేవలు అందిస్తున్నారు. చోడవరం అగ్నిమాపక కేంద్రం సిబ్బందితోపాటు స్థానిక పోలీసులు, గ్రామస్తులు యువకులు దుర్మరణం పాలైన వెంకటరమణ మృతదేహాన్ని రాత్రి గం.9.30 ని. లకు బావి నుండి బయటికి తీశారు. మృతుడు వెంకటరమణకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. పాసింజర్ ఆటో నడుపుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్న వెంకటరమణ మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# శాంతి భద్రతలకు భంగం కలిగించరాదు



**మక్కువ, మే 31, మేజర్‌న్యూస్:** ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నంతవరకు 144 సెక్షన్ కొనసాగుతుందని, దీన్నిననుసరించి ఎవ్వరు కూడా శాంతి భద్రతలకు విఘాతం కలిగించరాదని యస్పి పి నరసింహమూర్తి సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన్యం జిల్లా యస్పి విక్రాంత్ పాటిల్ ఆదేశాలమేరకు శుక్రవారం మక్కువలోగల యస్సీ, బీసీ వీధుల్లో ఇంటింటా కార్డన్ సెర్చ్ చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్డన్ సెర్చ్లో భాగంగా వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించడమే కాకుండా, అనుమానిత వ్యక్తులుపై ఆరా తీస్తూ వారియొక్క ఆధార్, ఐడెంటిటీ కార్డులను పరిశీలించడం కూడా జరుగుతుంద న్నారు. జూన్ 4 వ తేదీన ఎన్నికల ఫలితాలు వెలువడుతున్న నేపథ్యంలో ప్రశాంత వాతావరణం ఏర్పాటు చేయాలనే ఉద్దేష్యంతో 144 సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు. ప్రజలు ఎక్కడపడితే అక్కడ గుంపులు గుంపులుగా ఉండరాదని, ఎవ్వరు కూడా కొట్లాటలకు పాల్పడవద్దని, హెచ్చరిస్తూ తాము తీసుకునే చట్టపరమైన చర్యలుకు గురికావద్దని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పొగాకు వినియోగిస్తే ప్రాణాలకే ముప్పు

**పూసపాటిరేగ, మే 31, మేజర్‌న్యూస్:** పొగాకును తాగిన, నమిలినా నోటి క్యాన్సర్, ఊపిరితిత్తుల క్యాన్సర్ వంటి అనర్థాలు ఏర్పడి ప్రాణాలకే ముప్పు ఏర్పడుతుందని పూసపాటిరేగ ప్రాథమిక ఆరోగ్య అధికారిని ప్రమీల దేవి అన్నారు. ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పొగాకు వినియోగం వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా వైద్యాధికారిని ప్రమీల దేవి మాట్లాడుతూ పొగాకు తో పాటు పొగాకు కారక ఉత్పత్తులను వినియోగిస్తే బోర్డ్ క్యాన్సర్ తో పాటు ఊపిరితిత్తుల క్యాన్సర్ వంటివి ప్రబలి మానవ ప్రాణాలనే హరించే వేస్తుంది అన్నారు. పొగ త్రాగడం వలన కూడా పక్షవాతం వంటి రోగాలను కబళించి వేస్తుంది అన్నారు. పొగ తాగే వారి కంటే వాటిని పీల్చే వారికి 80 శాతం ప్రాణాలు ముప్పు ఏర్పడుతుందన్నారు. ఇప్పటికైనా పొగాకు అలవాటు ఉన్నవారు వాటిని నిరోధించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ



కార్యక్రమంలో ఆయుష్ వైద్యాధికారిని లక్ష్మీ శైలజ, ఆరోగ్య సిబ్బంది ఉమాపతి, మహేశ్వరి, ఆర్ వి రమణ తదితరులు పాల్గొన్నారు.

# పొగతాగడం.. జీవితానికి పొగపెట్టుకోవటమే

### - అవగాహనతో పొగాకు వినియోగానికి దూరం
### - రోటరీ క్లబ్ అధ్యక్షులు జె సి రాజు



**బొబ్బిలి, మే 31, మేజర్‌న్యూస్:** ప్రజలకు అవగాహన కలిగించడం ద్వారా పొగాకు వాడకానికి దూరంగా ఉంచవచ్చు అని దీనిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగించేందుకు కృషి చేయాలి. ఈసందర్భంగా చుట్ట, బీడీ, సిగరెట్ ఏ రూపంలోనైన పొగ తాగటం అంటే జీవి తానికి పొగపెట్టుకోవ ట మేనని రోటరీ క్లబ్ అధ్యక్షులు , కారుణ్య ఫౌండేషన్ చైర్మన్ జె సి రాజు అన్నారు. శుక్రవారం ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సంద ర్భంగా స్థానికి ఎన్ ఆర్ఐ హాస్పిటల్ ప్రాం గణంలో రోటరీ క్లబ్ మరియు ఎన్ఆర్ఐ హాస్పిటల్ సంయుక్తం గా పొగాకు వాడకం వల్ల నష్టాలు అనే విష యం పై గోడపత్రికల ను ప్రదర్శిస్తూ అవగా హన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా రోటరీ క్లబ్ అధ్యక్షులు జె సి రాజు మాట్లాడుతూ పొగ తీవ్రమైన అనర్థా లను తెచ్చిపెడుతుం దని అన్నారు. ఎన్ ఆర్ ఐ హాస్పిటల్ రెసిడెంట్ డాక్టర్ వాణి మాట్లాడుతూ ధూమపానం, పొగాకు దాని సంబంధిత పదార్థాలు వినియో గించే వారు భారీ మూల్యం చెల్లించక తప్పదని అన్నారు. ధూమపానం ,గుట్కా నమలటం వల్ల తల భాగాలు తీవ్రంగా దె బ్బతింటాయని,ఊపిరితిత్తులు, గొంతు, నో టి ,నాలుక కాన్సర్ లు వస్తాయని, మెదడు లోపల రక్త ప్రసరణకు అంతరాయం ఏర్పడు తుందని , గుండె పో టు వచ్చే అవకాశం ఎక్కువగా వుంటున్న దని అన్నారు.సరదా గా అలవాటు చేసుకు న్న పొగతాగే అలవా టు జీవితాలను కబలి స్తున్నదని యువత ధూమపానం, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎన్అర్ఐ సీఈవో సింధ్రీ శ్రీనివా సన్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ ఏ ఓ అవినా ష్ చంద్రశేఖర్, దుర్గ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

# పొగాకు లేని సుందర నగరంగా శ్రీకాకుళం నిలవాలి

### - లైన్స్ క్లబ్ సెంట్రల్ అధ్యక్షులు ఫోన్నాడ: రవి కుమార్




**శ్రీకాకుళం, మే 31, మేజర్‌న్యూస్:** దూమపానం ప్రాణంతకమని, ప్రపంచవ్యాప్తంగా మరణాల రేటు పెరగడానికి ధూమపానం అతిపెద్ద కారణమని, పోగాకు లేని సుందర నగరంగా శ్రీకాకుళం నిలవాలని లైన్స్ క్లబ్ సెంట్రల్ అధ్యక్షులు ఫోన్నాడ. రవి కుమార్ శుక్రవారం అన్నారు. స్థానిక శ్రీకాకుళం పెద్ద మార్కెట్ ప్రాంతంలో ప్రపంచం పోగాకు వ్యతిరేక దినోత్సవ సందర్భంగా లైన్స్ క్లబ్ సెంట్రల్ శ్రీకాకుళం ఆధ్వర్యంలో పోగాకు వాడకంపై అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతూ దూమపానంతో శ్వాసకోశ వ్యాధులు, గుండె జబ్బులు, కంటి శుక్లాలు, క్యాన్సర్ వంటి తీవ్రమైన వ్యాధులకు దారి తీస్తుందని, సిగరెట్ పొగ శరీరంలోకి ప్రమాదకరమైన కణాలను విడుదల చేసి నిండు ప్రాణాలను బలితీసుకొని జీవితాలను నాశనం చెయ్యటమే కాక, కుటుంబాన్ని దూరం చేస్తుందని, దూమపానానికి యువత ఎక్కువగా ఆకార్సితుల వ్వటం బాధాకరమన్నారు. పోగాకు వాడకానికి దూరంగా ఉండాలంటే చాలా మార్గాలున్నాయని, అవి తప్పక పాటిస్తే జీవితం సుఖవంతమౌతుందన్నారు. ప్రముఖ వైద్యులు బొడ్డేపల్లి. సురేష్ కుమార్, ప్రముఖ వైద్యురాలు సింధూర లు మాట్లాడుతూ ప్రస్తుతం చాలా మంది పొగాకు వల్ల తీవ్ర అనారోగ్య సమస్యలకు గురై, పొగ తాగే వారికే కాకుండా చుట్టూ ఉన్న వారు కూడా అనారోగ్య సమస్యల బారిన పడుతున్నారన్నారు. పోగాకు వల్ల వచ్చే ప్రమాదలపై అవగాహనలేక పోవడం వల్లే వ్యాధుల బారిన పడుతున్నారని, ప్రపంచ వ్యాప్తంగా అవగహన కల్పిండమే ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవమన్నారు. అనంతరం ప్రోఫసర్ విష్ణు మూర్తి,సభ్యులు తోను, మార్కెట్ వర్తకులతో, స్థానిక యువతతో మానెద్దాం మానెద్దాం పోగాకు మానెద్దాం, రక్షిద్దాం రక్షిద్దాం ప్రజల ప్రాణాలు రక్షిద్దాం, కాపాడుదాం

కాపాడుదాం దేశాన్ని కాపాడుదాం అంటూ ప్రతిజ్ఞ చేయించారు. ఇందులో భాగంగా స్థానిక ప్రజాణికం ఉత్సాహంగా పాల్గొని నిరంతరం పోగాకుపై అవగాహన కార్యమాలు నిర్వహించాలని, యువతకు దిసానిర్దేశం చేయటం మంచి విషయమన్నారు. ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ సేవలను స్థానిక ప్రజలతోపాటు, వక్తలు అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ బి. విశ్వేశర రావు, లైన్స్ క్లబ్ సెంట్రల్ సభ్యులు బోగెల.ఉమా మహేశ్వర రావు, ఉర్లం.శివతేజ, స్థానిక యువత, తదితరులు పాల్గొన్నారు.

# త్రాగునీటి సమస్య పరిష్కరించండి

### ఎంపీపీ. రానా ఈశ్వరి ఉదయ్




**మెలియాపుట్టి, మే 31, మేజర్‌న్యూస్:** వేసవి ఎద్దడి దృశ్య ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు లేకుండా అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని మెలియాపుట్టి ఎంపీపీ రాణా ఈశ్వరి ఉదయ్ కోరారు. మెలియాపుట్టి వెలుగు కార్యాలయంలో ఎంపీపీ ఈశ్వరమ్మ అధ్యక్షతన శుక్రవారం సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధికారులు దృష్టికి వచ్చిన సమస్యలు మెలియాపుట్టి మండల అభివృద్ధికి అధికారులు ప్రజా ప్రతినిధులు కృషి చేయాలి అన్నారు.పలు శాఖల పై అధికారులు ప్రగతి పై వివరించారు. గ్రామాల్లో పారిశుధ్య పనులు చేయాలని అన్నారు. శత శాతం విద్యార్థులను ప్రభుత్వ బడుల్లో చేర్చాలని ఎంఈఓ ఎస్ దేవేందర్ రావు కోరారు. రైతులకు అవసరమైన వరి విత్తనాలు త్వరలో అందిస్తామని మండల వ్యవసాయ శాఖ అధికారి దానక రోడ్డు తెలిపారు. హౌసింగ్ ఇండ్లు నిర్మించిన వారికి బిల్లులు చెల్లించడం జరుగుతుందని ఏఈ శ్రీనివాసరావు తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీడీవో జి .భాస్కరరావు, జడ్పిటిసి. గూడ ఎండయ్య, వైస్ ఆది నాయుడు,అలికాన మాధవరావు, వెలుగు ఏపిఎం లలిత, ఎంఈఓ 2 పద్మనాభరావు, పల్లి యోగి, పి. జయ ముని రావ్, జై కన్నబాబు, చిట్టి, పలువురు అధికారులు గ్రామ సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

# కౌంటింగ్ సెంటర్లలో ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్

**విజయనగరం బ్యూరో, మే 31, మేజర్‌న్యూస్:** ఓట్ల లెక్కింపు కేంద్రాల్లో కౌంటింగ్ కోసం చేస్తున్న ఏర్పాట్లను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ నాగలక్ష్మి శుక్రవారం సాయంత్రం పరిశీలించారు. విజయనగరం, బొబ్బిలి నియోజక వర్గాల ఓట్ల లెక్కింపు జరిగే జెఎన్టియూ జివిలో ముందుగా కౌంటింగ్ ఏర్పాట్లను తనిఖీ చేశారు. అనంతరం లెండి ఇంజనీరింగ్ కళాశాలను సందర్శించారు. ఇక్కడ చీపురుపల్లి, రాజాం, నెల్లిమర్ల, గజపతినగరం, ఎస్.కోట నియోజక వర్గాల ఓట్ల లెక్కింపు నిర్వహించేందుకు చేసిన ఏర్పాట్లను తనిఖీ చేశారు. ఇక్కడ మీడియా సెంటర్, హెల్ప్ డెస్క్, సెల్ ఫోన్ సెంటర్, కమ్యునికేషన్ రూమ్, భోజనశాల ఏర్పాట్లను పరిశీలించారు. నియోజక వర్గాల వారీగా సెల్ ఫోన్ కౌంటర్ లను ఏర్పాటు చేయాలని సూచించారు. కౌంటింగ్ ప్రక్రియ కోసం సిద్ధం చేసిన వివిధ కౌంటర్లు, స్టాల్లు, ఫస్ట్ ఎయిడ్ సెంటర్లు, కౌంటింగ్ సెంటర్లు, మరుగుదొడ్లు, సెల్ ఫోన్ కౌంటర్, కమ్యునికేషన్ రూమ్, పార్కింగ్ తదితర సౌకర్యాలను సూచిస్తూ విరివిగా బోర్డులు, సూచికలు ఏర్పాటు చేయాలని చెప్పారు. కౌంటింగ్ రోజు సుమారు 3 వేల మందికి సరిపడా అల్పాహారం, భోజనాన్ని సిద్ధం చేయాలన్నారు. టిఫిన్ ఉదయం 6 గంటలకు ప్రారంభించి, 7 గంటలకు పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే కౌంటింగ్



స్టాఫ్, మీడియా, పోలీస్, ఏజెంట్లకు వేర్వేరుగా భోజన కౌంటర్లను ఏర్పాటు చేయాలని సూచించారు. ఏజెంట్లు డబ్బులు చెల్లించి భోజనం పొందే విధంగా, వారి సంఖ్యను బట్టి భోజనాన్ని సిద్ధం చేయాలన్నారు. అందరికీ సరిపడే విధంగా అవసరమైనన్ని మరుగుదొడ్లను ఏర్పాటు చేసి, వాటిని గుర్తించే విధంగా బోర్డులు, సూచికలు పెట్టాలని కలెక్టర్ సూచించారు. కౌంటింగ్ కేంద్రాల్లో జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. ఈ పర్యటనలో జెసి కె.కార్తీక్, డిఆర్వో ఎస్.డి అనిత, లెక్కింపు కేంద్రాల ఇంఛార్జులు, జిల్లా అధికారులు, ఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

## రావికమతంలో కార్డెన్ సెర్చ్ 87 వాహనాలు స్వాధీనం



**రావికమతం, మే 31, మేజర్‌న్యూస్:** శుక్రవారం తెల్లవారుజామున మండల కేంద్రాన్ని పోలీసులు చుట్టుముట్టారు.కార్డెన్ సెర్చ్ లో భాగంగా జిల్లా ఎస్పీ పిలుపుమేరకు కొత్తకోట సిఐ అప్పలనాయుడు ఆధ్వర్యంలో రావికమతం బుచ్చయ్యపేట కొత్తకోట రోలుగుంట పోలీస్ స్టేషన్ల సిబ్బంది మండల కేంద్రం చుట్టూ వలయంల ఏర్పడి భీమునిపట్నం- నర్సీపట్నం, రావికమతం - కింతలి, రావికమతం- తట్టబంద మార్గాలలో రాకపోకలు సాగించే వాహనాలను అలాగే ప్రతి ఇంటింటికి వెళ్లి వాహనాలకు సంబంధించిన రికార్డులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులు లేని 80 ద్విచక్ర వాహనాలు, 7 ఆటోలను పోలీసులు స్వాధీనం చేసుకుని స్టేషన్ కు తరలించారు. వాహనాలు చోరీలు నివారించే చర్యల భాగంగా ఇటువంటి తనిఖీలు చేపడుతున్నామని పోలీసు సిబ్బంది తెలిపారు.

## నేడు భారీ హనుమాన్ శోభాయాత్ర



**విజయనగరం టౌన్, మే 31, మేజర్‌న్యూస్:** హిందూ ధర్మ రక్ష సమితి ఆద్వర్యం లో జూన్ ఒకటవ తేదీ హనుమాన్ జన్మోత్సవం సందర్భం గా భారీ హనుమాన్ శోభాయాత్ర నిర్వహిస్తున్నామని హిందూ ధర్మ రక్ష సమితి రాష్ట్ర కార్యదర్శి నందివాడ వేణుగోపాల్ సహా అధ్యక్షులు అబోతుల శ్యాంసుందర్ లు ప్రకటించారు స్థానిక ప్రైవేట్ కల్యాణమండపం లో జరిగిన పత్రికా సమావేశం లో జిల్లా కార్యదర్శి శరగోపం పార్ధసారథి తో కలిపి వారు మాట్లాడుతూ ఒకటవ తేదీ శనివారం ఉదయం కొత్తపేట లో గల కొత్తకోవెల నుండి హనుమాన్ విగ్రహాలతో కార్యక్రమం ప్రారంభమై సాయంత్రం కోట నుండి మూడు లాంతర్లు గంటస్తంభం కన్యకాపరమేశ్వరి కోవెల రైల్వే స్టేషన్ ఆర్టీసీ కాంప్లెక్స్ బాలాజీ జంక్షన్ మీదుగా తిరిగి కోట జంక్షన్ కి చేరుకుంటుందని తెలిపారు అంగరంగ వైభవం గా జరిగే ఈ హనుమాన్ శోభా యాత్ర లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని హనుమాన్ సహిత సీతారాముల వారి కృపకి పాత్రులు కాగలరని కోరారు ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ సాధు పరిషత్ అధ్యక్షులు శ్రీనివాసానంద స్వామి విచ్చేస్తున్నారని తెలిపారు ఈ కార్యక్రమం లో జిల్లా ఇంచార్జ్ రామ్ తరుణ్ నాయుడు అరవింద్ ఉదయ్ లోకేష్ సంతోష్ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగులకు పదవీవిరమణ తప్పదు

### - మండల తహసిల్దార్ కె జయ, ఉప తాసిల్దార్ సత్యలక్ష్మికుమార్
### - వి ఆర్ ఓ రామాంజనేయులు పదవి విరమణ సందర్భముగా ఘన సన్మానం




**గరుగుబిల్లి, మే 31, మేజర్‌న్యూస్:** ఉద్యోగులకు పదవీవిరమణ తప్పదని , అయితే వారు పనిచేసిన సమయంలో అందించిన సేవలే మంచి గుర్తింపుని స్తాయని మండల తహసిల్దార్ కె జయ అన్నారు. మండల పరిధిలోని గొట్టివలస గ్రామ సచివాలయంలో గ్రామ రెవిన్యూ అధికారిగా పనిచేసిన రేగిడి రామాంజనేయులు పదవీవిరమణ సందర్భముగా శుక్రవారం మండల తహసిల్దార్ కార్యాలయంలో అధికారులు ఘనంగా సన్మానించా రు. ఈమేరకు పదవీ విరమణ చేసిన రామాంజనేయులు దంపతులకు మండల తహసిల్దార్ కె జయతో పాటు, ఉపతహసిల్దార్ పెల్లూరి సత్యలక్ష్మికుమార్ తదితరులు శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం జరిగిన సమావేశంలో తహసిల్దార్ జయ మాట్లాడుతూ ఉద్యోగము అనేది ఒక బాధ్యత మాత్రమేనని ఉద్యోగ బాధ్యతలు నిర్వహించిన సమయంలో ప్రజలకు అందించిన సేవలే మంచి గుర్తింపునిస్తాయని పేర్కొన్నారు. ఉపతహసిల్దార్ పెళ్లూరి సత్య లక్ష్మికుమార్ మాట్లాడుతూ పదవీ విరమణ చేసిన వి ఆర్ ఓ రామాంజనేయులు తన ఉద్యోగ బాధ్యతలను ఎంతో బాధ్యతగా నిర్వహించారని ఈసందర్భంగా పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారి మండంగి కృష్ణ, విఆర్వోల సంఘం అధ్యక్షులు మరడ సింహాచలం , గులిపల్లి తేజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

**BEFORE THE HONOURABLE DEBT RECOVERY TRIBUNAL VISAKHAPATNAM**
Ground & 1st Floor, 31-31-21, Sri Narayana Bhawan, Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020.

**O.A. No. 996/2019**
**Union Bank of India, Main Branch, Visakhapatnam.**
**Vs**
**M/s. Deccan Ispat Ltd & 6 others**
**D7: M/s. Truwood Pvt. Ltd. Co.,** D.No.9-19-56/3, 2nd Floor, CBM Compound, VIP Road, Visakhapatnam.

**SUMMONS BY PAPER PUBLICATION FOR SHOWING CAUSE AS TO WHY THE RELIEFS PRAYED FOR SHOULD NOT BE GRANTED**

Whereas **O.A.No. 996/2019** was listed before Hon'ble Presiding Officer/ Registrar on **10-06-2024**

Whereas, this Hon'ble Tribunal is pleased to issue summons/notice on the said Application under section 19(4) of the Act, (OA) filed against you for recovery of debts of **Rs.8,97,72,204.93 ps** (application along with copies of documents etc., annexed).

In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are direction as under :-

(i) to show cause with in thirty days of the service of summons as to why relief prayed for should not be granted.

(ii) to disclose particulars of properties or assets other than properties and assets specific by the applicant under serial number 3A of the original application.

(iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties.

(iv) You shall not transfer by way of sale, lease or otherwise, expect in the ordinary course of his business any of the assets over which security interests is created and / or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal.

(v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institution holding security interest over such assets.

You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appear before Presiding Officer / Registrar on **10-06-2024** at **10.30 a.m.** failing which the application shall be heard and decided in your absence.

**Given under my hand and seal of the Tribunal on this day 22nd day of March 2024.**

**Signature of the Officer Authorised to issue Summons**

## తగరపువలస ఫుట్ పాత్‌లపై
# దుకాణాలను తొలగింపు




తగరపువలస, మే 31, మేజర్‌న్యూస్: విశాఖపట్నం కమిషనర్ ఆఫ్ పోలీస వారి ఉత్తురువుల మేరకు తగరపువలస మార్కెట్ ప్రాంతంలో భీమిలి ట్రాఫిక్ పోలీసులు వారు జివిఎంసి టౌన్ ప్లానింగ్ సిబ్బందితో కలిసి ఫుట్ పాత్ ఎంక్రోచ్చమెంట్ జాయింట్ ఆపరేషన్ చేసి ఫుట్‌పాత్ దుకాణాలు తొలగించడమైనది. ఈ ఆపరేషన్ లో టౌన్ ప్లానింగ్ కార్యదర్శి బి.రేష్మ , డి.సాయి గోపాల్ వారి సిబ్బంది, భీమిలి ట్రాఫిక్ ఎస్.ఐ. చిరంజీవరావు వారి సిబ్బంది పాల్గొన్నారు.

# డైట్‌లో డిప్లొమా జాబ్ ఎచివర్స్ డే

అనకాపల్లి, మే 31, మేజర్‌న్యూస్: స్థానిక డైట్ అటానమస్ కళాశాలలో శుక్రవారం డిప్లొమా విద్యార్థులకు జాబ్ ఎచివర్స్ డే వేడుక నిర్వహించారు. ఈ వేడుకలో ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను వారి తల్లితండ్రులను సాళువతో ఘనంగా సత్కరించి మొమెంటో అందజేసారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్ మాట్లాడుతూ డైట్ తో చాల కోర్ కంపెనీలు, సాఫ్ట్వేర్ కంపెనీలు ఎం.వో.యు చేసుకున్నాయని తద్వారా విద్యార్థులకు మరిన్ని ఎక్కువ నియామకాలు జరగనున్నాయని తెలియజెసారు. ఈ సందర్భంగా అతిథి డాక్టర్ ఆర్. వైకుంఠరావు మాట్లాడుతూ మరిన్ని 'మల్టీనేషనల్ కంపెనీలలో విద్యార్థులు చురుకుగా ఉద్యోగాలు సాధించాలని అన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ దుర్గా శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ డైట్ లో ప్రాంగణ నియామకాలకు పెద్ద పీట వేసారని, దీనిని అందరం ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమానికి డీన్ ఎకడమిక్స్ డాక్టర్ కే పార్వతి, డీన్ అడ్మినిస్ట్రేషన్ డాక్టర్ కే ఈశ్వర రావు,



ఎకడమిక్ కోఆర్డినేటర్ ఏ కృష్ణ నాగ్, ట్రైనింగ్ అండ్ ప్లేసెమెంట్ ఆఫీసర్ హేమంత్ కుమార్, డిప్లొమా కోఆర్డినేటర్ ఎన్ సరితా రాణి, వివిధ విభాగాధిపతులు అధ్యాపకులు పాల్గొన్నారు.

## భళా అక్కిరెడ్డిపాలెం సర్పంచ్
### సొంత నిధులతో ప్రజలకు నీటి సరఫరా!



అనకాపల్లి, మే 31, మేజర్‌న్యూస్: అనకాపల్లి మండలం అక్కిరెడ్డిపాలెం పంచాయతీ తారకరామా కాలనీ నందు వేసవి కారణంగా నీటి నిలువలు అడుగంటి పోవడం, దీనికి తోడు విద్యుత్తు ఓల్టేజీ సమస్య, ట్రాన్స్ఫార్మర్లు పని తీరు సరిగా లేకపోవడంతో తారకరామా కాలనీ వాసులు త్రాగునీటి కొరకు చాలా అవస్థలు పడుతున్నారు. దీనిని గుర్తించిన స్థానిక "సర్పంచ్ "సాలాపు శాంతి భర్త సూరి అప్పారావు తన తండ్రి సాలాపు చెల్లి బాబు( లేట్) పేరు మీద సేవా దృక్పథంతో ఏర్పాటు చేసిన వాటర్ ట్యాంకర్లతో నీటిని అందించి ప్రజల దాహార్తిని తీరుస్తున్నారు. దీనిపట్ల గ్రామ ప్రజలు సంతృప్తిని వ్యక్తం చేస్తూ అక్కిరెడ్డిపాలెం సర్పంచ్ భళా అంటూ అభినందిస్తున్నారు.

# అరుదైన చికిత్స..



భీమునిపట్నం, మే 31, మేజర్‌న్యూస్: అంతుచిక్కని సమస్యా నెల రోజుల నుంచి అన్ని హాస్పిటల్ కి తిరిగినా వ్యాధి నీ గుర్తించలేకపోయారు. మహారాజా హాస్పిటల్ సీనియర్ జనరల్ సర్జన్ డాక్టర్ పి.ఎ. రమణి హాస్పిటల్ హెచ్. ఓ. డి. ఈ వ్యాధి హ్యుమాటామా వ్యాధి లక్షణాలు అని గుర్తించి, వెంటనే వైద్యం చేసారు. ఈ వ్యాధి లక్షణాలు కండారాల్లో రక్తం గూడు కట్టడము వలన ఎడుమ కాలు వీపరీతముగా వాచిపోయి రక్త స్రావం జరిగి 7 సెంటిమీటర్ల రక్తం గడ్డను విజయనగరం జిల్లా మహారాజా హాస్పిటల్ వైద్యుల పరిశీలించి , వెంటనే సర్జరీ చేసి తొలిగించారు. హ్యుమాటోమా అనే వ్యాది తో బాధపడుతున్న తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు పూసర్ల రామారావు అనే వ్యక్తిని, భీమిలి మండలం, టి.నగరపాలెము గ్రామ పెద్దలు అందరూ పరామర్శించి తన కుటుంబాన్ని కి ఆర్థిక భరోసా ఇచ్చి మనోధైర్యం ఇచ్చి ఓదార్చారు.

# కార్డెన్ అండ్ చర్చ్ ఆపరేషన్



వంగర, మే 31, మేజర్‌న్యూస్: విజయనగరం జిల్లా ఎస్పీ దీపికా అదేశాలు మేరకు రాజాం రూరల్ సీఐ శ్రీనివాసరావు, వంగర,రేగిడి ఎస్ ఐ లు వీర జనార్ధన్, శ్రీనివాస రావులు,సర్కిల్ పోలీసు సిబ్బంది తో కలిసి అనుమా నాస్పద వ్యక్తులపై ప్రత్యేక నిఘాకు "కార్డన్ అండ్ సెర్చ్" ఆపరేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. శుక్రవారం నాడు వీరు వంగర మండలం అరసాడ గ్రామ సమీపా నున్నటుజి వంటి కొండవలస గ్రామాల్లో ఆక స్మిక ఆకస్మికంగా "కార్డన్ అండ్ సెర్చ్"చేపట్టారు. అనుమానస్పద వ్యక్తుల కదలికలు గురించి, రికార్డులు సక్రమంగా లేని వాహనాలు, అసాంఘిక కార్యకలాపాల.పై సీఐ శ్రీనివాసరావు, ఇరువురు ఎస్ఐ లు, సర్కిల్ సిబ్బంది ఆధ్వర్యంలో ఆకస్మికంగా "కార్డన్ అండ్ సెర్చ్" నిర్వహించి,

అనుమానస్పద వ్యక్తుల కదలికలు గురించి, రికార్డులు సక్రమంగా లేని వాహనాలు, అసాంఘిక కార్యకలాపాల నియంత్రణకు కాలనిలో ప్రతీ ఇంటి పరిసరాల్లోని, వీధుల్లో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. అనుమానాస్పద వ్యక్తుల్ని ప్రశ్నించి, వారు ఎవరింటికి, ఏ పని మీద వచ్చింది అన్న విషయాలపై ఆరా తీశారు. అదే విధంగా వాహన రికార్డులు సక్రమంగా లేని 45 మోటారు సైకిళ్లను, 8 లగేజ్ ఆటోలను పోలీసు స్టేషనుకు తరలించారు. వాహన పత్రాలు చూపిన వాహనాల రికార్డులు పరిశీలించి, పత్రాలు సక్రమంగా ఉన్న వాహనాలను రిలీజ్ చేస్తామని, రికార్డులు సక్రమంగా లేని వాహనాలను సీజ్ చేసి, చట్టపరమైన చర్యలు చేపడతామని రూరల్ సీఐ శ్రీనివాస్ తెలిపారు. అనుమానస్పద వ్యక్తులపై నిఘా ఏర్పాటుచేసేందుకు జిల్లా ఎస్పీ ఆదేశాలతో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ చేపట్టామన్నా రు.ఈ కార్డన్ అండ్ సెర్చ్ కార్యక్రమంలో రాజాం రూరల్ సర్కిల్ సీఐ శ్రీనివాసరావు, ఎస్సైలు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శిదిలమైన సి.సి.రోడ్డు, చెత్తతో నిండిన డ్రెయినేజీతో
# అవస్థలు పడుతున్న రెల్లిపేట గ్రామ ప్రజలు



పద్మనాభం, మే 31, మేజర్‌న్యూస్: శిధిలమైన సి.సి.రోడ్డు,చెత్తతో నిండిన డ్రైనేజితో మండలంలో రెడ్డిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న రెల్లిపేట గ్రామ ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. ఈ గ్రామానికి సంబందించి చెరువు గట్టు పై ఉన్న సి.సి.రోడ్డు పూర్తిగా శిధిలమైంది. దీంతో ప్రజలు నడవడానికి ,వాహనాలు నడపడానికి ఇబ్బందులు పడుతున్నారు. ఇలాగున గత మూడు సంవత్సరాల నుండి కోరాడబిరెడ్డపల్లి రోడ్డుకు రావడానికి నానా అవస్థలు పడుతున్నట్లు గ్రామ ప్రజలు వాపోతున్నారు.అలాగే గ్రామంలో ఉన్న డ్రెయినేజీ చెత్తతో నిండిపోయింది. చాలా కాలం నుండి డ్రెయినేజీని శుభ్రం చేయలేదని, గ్రామ సచివాలయ సిబ్బంది తమ గ్రామానికి ఏడాదిలో ఒక్కసారైన రావడం గమనర్హమని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైన తమ గ్రామానికి సి.సి.రోడ్డుని నిర్మించాలని , డ్రెయినేజీని శుభ్రం చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# సబ్ జైలును పరిశీలించిన న్యాయమూర్తి రమేష్




అనకాపల్లి, మే 31, మేజర్‌న్యూస్: జైలు నుంచి బయటికెళ్లాక సత్ప్రవర్తనతో ప్రతి ఒక్కరూ మెలగాలని 11 వ అడిషనల్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్, మొదటి అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ రమేష్ సూచించారు. అనకాపల్లి సబ్ జైలును శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఖైదీలతో మాట్లాడారు. వారికి జైల్లో కల్పిస్తున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. లోపాలుంటే వెల్లడించాలని చెప్పారు. ఎవరి కైనా న్యాయ సహాయం కావాలంటే కోర్టు దృష్టికి తీసుకురావాలన్నారు. తెలిసి ఎవరు తప్పు చేయకూడదని దానివలన జైలుకు వస్తే వ్యక్తిగత జీవితముతో పాటు కుటుంబం రోడ్డున పడుతుందని హితవు పలికారు. అనంతరం ఆహారంలో నాణ్యతను, పడక గదులను పరిశీలించారు. సబ్ జైల్ సూపర్డెంట్ గణేష్ రెడ్డి, న్యాయ సహాయకులు సాయిరాం, తులసి, రోజా, ఎం ఎల్ ఎస్ సి ప్రతినిధి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# గాజువాకలో ట్రాఫిక్ స్టైచ్ మేనేజ్మెంట్ ఔట్ పోస్టు ప్రారంభం
### ప్రమాదాల నివారణకు సీపీ ప్రత్యేక దృష్టి

గాజువాక, మే 31, మేజర్‌న్యూస్: రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు నగర పోలీసు కమిషనర్ డా,, రవిశంకర్ వర్మ ప్రత్యేక దృష్టి పెట్టారు. శుక్రవారం పాత గాజువాక కూడలిలో ట్రాఫిక్ స్టైచ్ మేనేజ్మెంట్ అవుట్ పోస్టును ఆయన ప్రారంభించారు.అనంతరం వాలంటీర్ లకు ఇచ్చిన ద్విచక్ర వాహనాలను ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా సిపి రవిశంకర్ వర్మ మాట్లాడుతూ ఛాంబర్ ఆఫ్ కామర్స్ సహకారంతో 15 మంది వాలంటీర్ లకు 45 రోజుల పాటు ప్రత్యేక శిక్షణ ఇచ్చి వాలంటీర్లకు ద్విచక్ర వాహనాలను అందించమన్నారు . ఇవాలంటీర్లు అందరూ ప్రమాద నివారణ కోసం శ్రీనగర్ నుంచి షీలా నగర్ వరకు జాతీయ రహదారి లో వాహనాలు వేగం, రాంగ్ రూట్, సిగ్నల్స్ దాటివేయడం, నో పార్కింగ్, రోడ్డు ప్రమాదాలపై వీరు పర్యవేక్షణ చేస్తారని ట్రాఫిక్ నియమాలు పాటించని వాహన దారులపై వాలంటీర్ లు చర్యలు తీసుకుంటారని నగర పోలీసు కమిషనర్ డా, రవిశంకర్ వర్మ తెలిపారు. ఈ




కార్యక్రమంలో నగర సంయుక్త పోలీస్ కమిషనర్ ఫాకిరప్ప, డిసిపి మేకా సత్తిబాబు, ఏసిపిలు త్రినాథ్, వాసుదేవ్, అన్నేపు నరసింహమూర్తి, రాజీవ్ కుమార్, సిఐ లు కోటీశ్వరరావు, షణ్ముఖరావు, నాగరాజు, ఎర్రం నాయుడు, శ్రీనివాస్, ఏస్ఐ లు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు పాఠశాలాల్లో ప్రభుత్వ
# నిబంధనలను తప్పనిసరిగా పాటించాలి



వంగర, మే 31, మేజర్‌న్యూస్: ప్రైవేటుపాఠశాలల్లో ప్రభుత్వ నిభందనలు తప్పని సరిగా పాటించాలని వంగర మండల విద్యాశాఖ అధికారి1 ప్రవీణ్ కుమార్ ఆదేశించారు. శుక్రవారం నాడు మండలంలో అరసాడ జెడ్పీ ఉన్నత పాఠశాల లో వంగర మండలంలోని ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రైవేట్ పాఠశాలలయాజమాన్యాలకు అదేశాలు జారీచేశారు. అనంతరం ఈ సందర్భంగా మండల కమిటీ వారు పాఠశాలల గుర్తింపు, పిల్లల నమోదు, పాఠశాల పరిసరాలు, పరిశుభ్రత, ఉపాధ్యాయుల అర్హతలు వంటి వివరాలను పరిశీలించారు. అనంతరం ఆయా పాఠశాలకు వెళ్లి మౌళిక వసతులను పరిశీలించారు. ఈకార్యక్రమంలో అరసాడ ప్రధానోపాధ్యాయులు కె జగదీశ్వరి, కమిటీ సభ్యులు, ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య ప్రతినిధులు హాజరయ్యారు.

# ప్రశాంత వాతావరణంలో ఓట్లు లెక్కించేందుకు సహకరించాలి



గరుగుబిల్లి, మే 31, మేజర్‌న్యూస్: జూన్ 4వ తేదీన జరగనున్న ఓట్లు లెక్కింపు కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రజలు

### ఎస్ ఐ వై అమ్మనరావు

సహకరించాలని మండల సబ్ ఇన్స్పెక్టర్ వై అమ్మనరావు అన్నారు. సార్వత్రిక ఎన్నికల ఓట్లు లెక్కింపు కేంద్రం డాక్టర్ వైయస్సార్ హార్టికల్చర్ యూనివర్సిటీ ఉల్లిభద్ర గ్రామ సమీపంలో ఉన్నందున జూన్ 1వతేదీ నుంచి ఐదవతేదీ వరకు కుటుంబ సభ్యులు తప్ప బంధు మిత్రులు ఇతర వ్యక్తులు ఉండ కూడదని పేర్కొంటూ పలువురు వ్యాపారులకు శుక్రవారం పోలీసులు నోటీసులు అందజేశారు. ఈసంద ర్భంగా ఎస్సై అమ్మనరావు మాట్లాడుతూ ఉల్లిభద్ర గ్రామ పంచాయతీ పరిధిలో దుకాణాలు, హెూటల్స్, వద్ద జనాలు ఎక్కువగా ఉండరాదని పేర్కొన్నారు. అదేవిధంగా జన సమీకరణకు అవకాశం ఉన్న ఎటువంటి కార్యక్రమాలు నిర్వహించకూడదని పేర్కొన్నారు.

## అభయ ఆంజనేయస్వామి జయంతికి
# పద్మనాభం మండలంలో ఆలయాలు సిద్ధం
### మద్దిగ్రామం, రెడ్డిపల్లిలో అన్నదానాలకు బారీ ఏర్పాట్లు



పద్మనాభం, మే 31, మేజర్‌న్యూస్: జూన్ ఒకటవ తేదీన జరగనున్న అభయ ఆంజనేయస్వామి జయంతి మహెూత్సవాలకు పద్మనాభం మండలంలో పలు గ్రామాలలో ఉన్న ఆంజనేయస్వామి ఆలయాలను ఉత్సవ కమిటీ సభ్యులు ముస్తాబు చేసారు. ఆలయాలకు కాషాయ రంగు వేయడమే కాకుండా , విద్యుత్ కాంతులతో అందంగా ఆకర్షణీయంగా తయారుచేసారు. మద్దిగ్రామ జంక్షనులో ఉన్న ఆంజనేయస్వామి ఆలయ 21వ వార్షికోత్సవం సందర్భంగా బారీ అన్నదానం, అలాగే రెడ్డిపల్లిలో బాబాజీ మఠం వద్ద బారీ అన్నదాన కార్యక్రమానికి ఏర్పాట్లు చేసారు. పలు ఆలయాలలో శుక్రవారం రాత్రి భజనలు ఏర్పాటు చేశారు.

# యువ న్యాయవాది హత్య ఘటనపై ప్రత్యేక దర్యాప్తుకు ఆదేశించాలి
### : ఆలా విశాఖ జిల్లా అధ్యక్షుడు లీలా హరిప్రసాద్



గాజువాక, మే 31, మేజర్‌న్యూస్: హిందూపురం కు చెందిన యువ న్యాయవాది సంపత్ కుమార్ ను అత్యంత పాశవికంగా హత్య చేసిన ఘటనను "ఆలా" తీవ్రంగా ఖండిస్తుందనీ ఆంధ్రప్రదేశ్ లాయర్స్ అసోసియేషన్ విశాఖ జిల్లా అధ్యక్షుడు కాండ్రేగుల లీలా హరి ప్రసాద్ అన్నారు. శుక్రవారం నాడు జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సంపత్ కుమార్‌కు ప్రాణహాని వుందని ముందుగానే గ్రహించి పోలీస్ వారికి వాట్సాప్ మెస్సెజ్ ద్వారా సంపత్ కుమార్ వేడుకున్నా పోలీస్ వారు యువ న్యాయవాదిని కాపాడ లేక పోయారని, పోలీస్ లు విధులు బాధ్యతగా చేసి ఉంటే యువ న్యాయవాది ప్రాణం కాపాడ గలిగే వారని , మృతుడు హత్యకు పోలీస్ నిర్లక్ష్యం ఒక ప్రధాన కారణంగా కనపడుతుందని ఆయన ఆవేదన వ్యక్త పరిచారు .న్యాయవాదులకు రక్షణ కల్పించటంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలం అవుతున్నాయనీ, న్యాయవాదుల రక్షణ కై ప్రత్యేక చట్టం యుద్ద ప్రాతిపదిక అమలులోకి తీసుకొని రాకపోతే న్యాయవాదులు దైర్యంగా వృత్తిని కొనసాగించ లేరని, న్యాయవాదులను భయపెట్టాలనుకునే సమాజంలో ఆటవిక వ్యవస్థ రాజ్యమేలే ప్రమాదాలు సంభస్థాయని ప్రభుత్వాలు గుర్తించాలని ఆయన పేర్కొన్నారు . యువ న్యాయవాది సంపత్ కుమార్ దారుణ హత్యపై బార్ కౌన్సిల్ , బార్ అసోసియేషన్ వారు తక్షణమే స్పందించి న్యాయవాదుల కు ఆత్మస్థైర్యం కల్పించాలని కోరారు.ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు కు ఆదేశించి న్యాయవాదులకు ఒక నమ్మకం కల్పించాలని, పోలీస్ నిర్లక్ష్య విధులపై నిజాయితీగా విచారణ జరిపి భాద్యులపై శాఖా పరమైన చర్యలు చేపట్టాలన్నారు. సంపత్ కుమార్ హత్యపై ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోకపోతే ఆంధ్రప్రదేశ్ లాయర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మేడ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఆయన ఆదేశాల మేరకు ఆందోళన చేపడతామని విశాఖ జిల్లా అధ్యక్షుడు కాండ్రేగుల లీలా హరి ప్రసాద్ తెలియజేశారు.

## శాంతి భద్రతలపై
# పోలీస్ నేడు అవగాహన సదస్సు
### సదస్సు నాకు హాజరుకానున్న ఎస్పీ కె వి.మురళీకృష్ణ



నర్సీపట్నం అర్బన్, మే 31, మేజర్‌న్యూస్: ఎన్నికల కౌంటింగ్ సంద ర్భంగా ప్రజలు గాని రాజకీయ నాయకు లు గాని వ్యక్తిగత ఘర్షణలకు గొడవలకు దిగకుండా జాగ్రత్తలు పాటించాలని అన్ని పార్టీల రాజకీయ నాయకులు తో శనివారం 1-6-2024ఉదయం 10:30 గం నర్సీపట్నం మెయిన్ రోడ్ లో గల రామచంద్ర ఫంక్షన్ హాల్ నందు అనకాపల్లి జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ గౌరవ కె వి మురళీ కృష్ణ ఐపీఎస్ నర్సీపట్నం నందు శాంతి భద్రతల అవగాహన సదస్సు నిర్వహించడం జరుగుతుంద అని నర్సీపట్నం పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ కాంతి కుమార్ తెలిపారు. దీని ముఖ్య ఉద్దేశం ఏమనగా ఎలక్షన్ కౌంటింగ్ రోజున తరువాత దినాలలోవిజయ. అపజయాలు మీద ప్రజలు ప్రజా ప్రతినిధులు ఎటువంటి భావోద్వేగాలకు లోను కాకుండా శాంతి భద్రతల పరిర క్షణలో పోలీస్ వారికి సహకరించే విధంగా ఈ అవగాహన సదస్సు నిర్వహిం చడం జరుగుతుం ది కావున ఈ సదస్సుకు అన్ని పార్టీల ప్రజాప్రతినిధులు హాజరుకావా లని టౌన్ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కాంతి కుమార్ కోరారు.

# అక్రమంగా మట్టి తరలిస్తున్న లారీలు సీజ్



పద్మనాభం, మే 31, మేజర్‌న్యూస్: మండలంలో మద్దిగ్రామ సమీపంలో అక్రమంగా ఇటుక బట్టీలకు మట్టి తరలిస్తున్న మూడు లారీలను సీజ్ చేసినట్లు పద్మనాభం పోలీసులు చెప్పారు. ప్రభుత్వం నుండి ఎటువంటి అనుమతులు లేకుండా అక్రంగా మట్టి తరలిస్తున్న ఈ లారీలను శుక్రవారం వేకువ జామున పట్టుబడ్డాయని పోలీసులు తెలిపారు. ఈ లారీలను తహాశీల్దారు కార్యాలయానికి అప్పగించినట్లు వారు చెప్పారు.

# ప్రశాంత వాతావరణానికి సహకరించాలి



మెలియాపుట్టి, మే 31, మేజర్‌న్యూస్: జూన్ 4వ తేదీన సార్వ త్రిక ఎన్నికలు లెక్కింపు సందర్భంగా గ్రామాల్లో ప్రశాంత వాతావరణానికి ప్రతి ఒక్కరూ సహకరిం చాలని పాతపట్నం సీఐ నల్లి సాయి కోరారు. శుక్రవారం మెలియాపుట్టి మండలంలోని చాపర, గ్రామంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. గ్రామాల్లో 144 సెక్షన్ అమలులో ఉంటుందని స్పష్టం చేశారు. బెట్టింగులు కట్టరాదని,గొడవలు సృష్టిస్తే చట్టపరమైన చర్యలు తీసుకో వాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఫలితాలు అనంతరం ఊరేగింపులు, బాణాసంచా కాల్చరాదని అన్నారు. కార్యక్రమంలో మెలియాపుట్టి ఎస్ఐ. టి రాజేష్, పాతపట్నం ఎస్సై. మహమ్మద్ యాసిన్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# గర్భిణికి అందని వైద్య సేవలపై ఎంపీడీవో ఆరా
### - ఎంపీడీవో కి స్థానికులు ఫిర్యాదు
### - వివరణ రాసిచ్చిన వైద్యాధికారిణిలు




సంతబొమ్మాళి, మే 31, మేజర్‌న్యూస్: నౌపడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఈనెల 29న దుక్క చిన్నమ్మి అనే నిండు గర్భిణీ పురిటి నొప్పలు, రక్తస్రావంతో వచ్చేటప్పుడు సమయానికి సరైన వైద్య సేవలు అందక పలు పత్రికలతో వరుసగా కథనాలు రావడంతో సంతబొమ్మాళి ఎంపీడీవో ఉమా సుందరి స్పందించారు. స్థానికులు ఎంపీడీవో ఉమాసుందరికి ఆసుపత్రి పని తీరుపై ఫిర్యాదు చేశారు. ఆసుపత్రి పనితీరు చాలా అధ్వానంగా ఉందని, 24ఐ7 అప్పటికి సిబ్బంది అందు బాటులో ఉండటం లేదని, అటెండర్లు, స్వీపర్లు ఓఎస్ లతో వైద్యం చేయిస్తున్నారని, డాక్టర్లు ఓపి చూడడం లేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆమె వైద్య సేవలపై ఆరా తీస్తూ వైద్యాధికారిణులు డాక్టర్ పరిమళ కు వివరణ కోరారు. దీనిపై పూర్తి నివేదిక కలెక్టర్ కి అందజేస్తామని ఎంపీడీఓ తెలిపారు. నౌపడ వైద్యాధికారిణి లు డాక్టర్ పరిమళ, నందిని ఎంపీడీవోకు వివరణ రాసిచ్చారు.

## పెన్షన్స్ పంపిణీ మే నెల లానే
# జరుగుతుంది ఎంపీడీఓ రూపేష్



లక్కవరపుకోట, మే 31, మేజర్‌న్యూస్: మండలం లోని పెన్షనర్లకు జూన్ 1వ తేదీన పంపిణీ చేయబోవు పెన్షన్లు మే నెల వలె డిబిటి మరియు డోర్ టు డోర్ మాధ్యమాల్లో పెన్షనర్లకు పెన్షన్ ఇవ్వబడుతుంది అని ఎంపీడీఓ రూపేష్ తెలిపారు మండలంలో మొత్తం పెన్షన్ల సంఖ్య 8820 అందులో డిబిటీ ద్వారా పంపిణీ చేస్తున్న పెన్షన్లు ,6622 అలాగే యు డోర్ టు డోర్ 2218. మందికి అందజేస్తారన్నారు డిబిటీ అనగా నేరుగా పెన్షనర్ల బ్యాంకు ఖాతాల్లో పెన్షన్ అమౌంట్ వేయబడుతుంది. అని ఇది ఆధార్ ఎనేబుల్ పేమెంట్ మాధ్యమం. ఒకవేళ ఎవరికైనా పేమెంట్ ఫెయిల్ అయితే వారికి కూడా డోర్ టు డోర్ పద్ధతిలో పెన్షన్ డబ్బు అందజేయడం జరుగుతుంది.అని ( తెలిపారు ప్రజలకు అవగాహన కొరకు గ్రామాల్లో దండోరా మరియు సచివాలయ నోటీస్ బోర్డ్ లో ఎవరికి టిబిటి ఎవరికీ డోర్ టు డోర్ పద్ధతిలో పెన్షన్ ఇవ్వడం జరుగుతుంది అనే విషయాన్ని పొందుపరచడమైనది. అని ఎంపీడీవో తెలిపారు.

# విరమణలో అధిక సంఖ్యలో ఉద్యోగస్తులు



పలాస/మందస, మే 31, మేజర్‌న్యూస్: శ్రీకాకుళం జిల్లా పలాస నియోజవర్గం మందస మండలం మందస పంచాయతీ పరిధిలో ఉన్న గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల నాలుగో తరగతి ఉద్యోగి ఎన్ ఎర్రప్ప గిరిజన విద్యార్థులకు సేవలు అందిస్తూ మంచి ఉద్యోగస్తుడిగా విద్యార్థులు గుండెల్లో పాతుకుపోయారు ఈరోజు శుక్రవారం పదవి విరమణ చేయించుకున్న కార్యక్రమంలో అతను చేసిన సేవలు కోసం గొప్పగా చెప్పుకున్నారు గిరిజన విద్యార్థులకు నిరంతరము, అహర్నిశలు సేవ చేసినటువంటి ఎర్రప్ప కి పదవి విరమణ శుభాకాంక్షలు. విశ్రాంతి జీవితం సుఖసంతోషాలతో, ఆయుఃఆరారోగ్యాలతో ఉండాలని ఆ దేవుని ప్రార్థిస్తు అతను సేవ మరువలేనిదని తోట ఉద్యోగస్తుపాటు విద్యార్థుల తల్లిదండ్రులు వీడ్కోలు పలికారు.

## దోమలుపై దండయాత్రకు
# నిరోధక రసాయనాలు పిచికారీ



**మక్కువ, మే 31, మేజర్‌న్యూస్:** వాతావరణంలో వచ్చే మార్పులు వల్ల రానున్న రోజుల్లో ప్రజలు వ్యాధులు బారిన పడకుండా ఉండేందుకు దోమలుపై దండయాత్రకు నిరోధక రసాయణాల పిచికారీని (యాంటీ లార్వా ఆపరేషన్) మూడు రోజులుగా చేయంచడం జరుగుతుందని యంపిడివో పి దేవ్ కుమార్ ఓ ప్రకటనలో తెలిపేరు. మండలంలోని 21 పంచాయతీల్లో మన్యం జిల్లా కలెక్టర్ నిషాంత్ కుమార్ ఆదేశాలుమేరకు యుద్ధ ప్రాతిఫధికన అన్ని గ్రామాల్లో సిబ్బందితో వాటర్ ట్యాంకుల్లో, క్లోరినేషన్, శానిటేషన్ చేయిస్తున్నామని, అలాగే లార్వా పిచికారీ చేస్తున్న సమయంలో ప్రజలు సహకరించాలని కోరేరు. లార్వా వ్యాప్తి చెందించే దోమలను నివారించేందుకు గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని సిబ్బందికీ ఆదేశించడం జరిగిందన్నారు. వ్యాధులు బారిన పడకుండా వుండాలంటే పరిసరాలును పరిశుభ్రంగా ఉంచుకుంటే, మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు ప్రమాద స్థాయికి చేరుకోకుండా అదుపులోనికి తీసుకురావచ్చున్నారు. దోమలును అరికట్టడం ద్వారా విష జ్వరాలును తగ్గించవచ్చునని హితవు పలికారు.

# కొనసాగుతున్న వేసవి విజ్ఞాన శిబిరం



**దేవరాపల్లి, మే 31, మేజర్‌న్యూస్:** దేవరాపల్లి శాఖ గ్రంథాలయంలో లైబ్రేరియన్ ఓ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వేసవి విజ్ఞాన శిబిరాలు జరుగుతున్నాయి. 12 మంది విద్యార్థులు గ్రంథాలయంలో గల పుస్తకములను పరిశీలింప చేసి గ్రంథాలయంలో గల ఆధ్యాత్మిక వివిధ రకములైన చిన్నపిల్లల పుస్తకములు, పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలను గ్రంథాలయాధికారి శ్రీనివాస రావు వివరించారు. ప్రతిరోజు గ్రంథాలయమునకు వివిధ రకములైన దినపత్రికలు. పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలను చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన విద్యార్థులను కోరారు.

## ఇంటివద్దనే సామాజిక ఫించన్‌లు
# అందించేందుకు చర్యలు చేపట్టాలి
### మండల టిడిపి కన్వీనర్ అక్కేన మధు డిమాండ్



**గరుగుబిల్లి, మే 31, మేజర్‌న్యూస్:** సామాజిక పింఛన్లను పింఛన్ దారులకు ఇంటి వద్దనే రెవిన్యూ, పంచాయతీ, సచివాలయ సిబ్బంది ద్వారా అందజేయా లని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు అక్కేన మధుసూదనరావు డిమాండ్ చేశారు. మండల పరిధిలోని నాగూరు గ్రామంలో శుక్రవారం స్థానిక విలేకరు లతో మాట్లాడారు. వృద్ధాప్య తదితర ఫించన్ దారుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఎన్నికల కమిషన్ ఈవిష యంపై దృష్టి సారించాలని కోరారు. వాలంటీర్లు లేకపోతే పింఛన్లు పంపిణీ చేయలేకపోవడం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. వాలంటీర్‌లు లేకపోతే వ్యవస్థలు ఆగిపోతా యా, వాలంటీర్ లు లేనప్పుడు పింఛన్ లు పంపిణీ చేయలేదా అని ప్రశ్నించారు. జూన్ నెలకి సం బంధించి ప్రతి లబ్ధిదారునికి సామాజిక భద్రత పింఛన్ ఇంటి వద్దకే ఇవ్వాలని కోరారు. వృద్ధులు వారి అకౌంట్లో డబ్బులు వేస్తే ఎండ తీవ్రతకు ఇబ్బంది పడి బ్యాంకులు చుట్టూ తిరుగుతున్నారని ఈమేరకు వడదెబ్బకు గురయ్యే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. ఈమేరకు ఎన్నికల కమిషన్ దృష్టి సారించి ఇంటింటికి పింఛన్లను లబ్ధి దారులకు అందించాలని కోరారు. ప్రజలకు మేలు చేయాలన్న దృక్పథం లేకుండా ప్రభుత్వ అధికారులు వ్యవహరించడం సరికాదన్నారు. లబ్ధిదారులు ఇబ్బందులు దృష్టిలో పెట్టుకుని ఎన్నికల కమిషన్ ఇంటింటికి పెన్షన్ డబ్బులు పంపిణీ చేసేందుకు చర్యలు చేపట్టాలని మధుసూదనరావు కోరారు.

# చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం తనిఖీ



**మెలియాపుట్టి, మే 31, మేజర్‌న్యూస్:** మెలియాపుట్టి మండలం పరశురాంపురం గ్రామంలో ఉన్న చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని టెక్కలి డివిజనల్ పంచాయతీ అధికారి ఐ.వి .రమణ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భముగా ఆయన గ్రీన్ అంబాసిడర్లుకు తడి చెత్త, పొడి చెత్త వేరుచేసి వానపాములు ద్వారా ఎరువు తయారీ విధానాన్ని వివరించారు. చెత్త నుండి సంపద తయారు కేంద్రాలు నిర్వహణపై అవగాహన కల్పించారు.మండలంలో ఉన్న చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలను వినియోగంలోకి తేవాలన్నారు. ఆయనతో పాటు పంచాయతీ కార్యదర్శి శివాజీ విహెచ్వో దుక్క శరత్ కుమార్ రెడ్డి, గ్రీన్ అంబాసిడర్లు తదితరులు పాల్గొన్నారు.

## రణస్థలం పంచాయతీలో
# ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు



**రణస్థలం, మే 31, మేజర్‌న్యూస్:** రణస్థలం మండలం రణస్థలం పంచాయితీ లొ ముమ్మరంగా చేపట్టిన పారిశుద్ధి కార్యక్రమాలు. పంచాయితీ పరిధిలో పూర్తి డ్రైనేజీ వ్యవస్థను నెలకొల్పారు, అదేవిధంగా రాష్ట్ర సర్పంచుల సంఘ ఆర్గనైజేషన్ సెక్రటరీ, ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా పంచాయతీ రాజ్ ఛాంబర్ అధ్యక్షులు మరియు రణస్థలం సర్పంచ్ పిన్నింటి వెంకట భానోజీ నాయుడు స్వయంగా పర్యవేక్షించి హైజీన్ మరియు శానిటేషన్ పనులు చేపించారు. ప్రస్తుత పరిస్థితులలో ప్రజలు ఎవ్వరు అనారోగ్య పాలు కాకూడదని అందరూ ఆరోగ్యంగా ఉండాలని కోరుకున్నారు.

# సీజనల్ వ్యాధులు ప్రబల కుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి
### - జిల్లా మలేరియా అధికారి డాక్టర్ తెర్లి జగన్మోహనరావు వెల్లడి

**గరుగుబిల్లి, మే 31, మేజర్‌న్యూస్:** సీజనల్ వ్యాదులు ప్రబలకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా మలేరియా అధికారి (డిఎంఒ) డాక్టర్ తెర్లి జగన్మోహ నరావు అన్నారు. ఈమేరకు మండల పరిధిలోని ఉద్దవోలు గ్రామంలో ఫ్రైడే డ్రైడే మరియు పారిశుధ్య స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాలను శుక్రవారం పరిశీలించారు. ఈసందర్భంగా కాలువల్లో దోమలు , లార్వా, నిరోధక రసాయనాల పిచికారీ చేయించడం, అలాగే కాలువలలో పూడికతీతలు జరుగుతున్న తీరును పరిశీలించారు. తద్వారా నీరు నిల్వలు లేకుండా , దోమల లార్వా వృద్ధి చెందకుండా ఉండి, దోమల వల్ల ప్రబలే సీజనల్ జ్వరాలు అదుపులో ఉంటాయన్నారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని, కాలువల్లో చెత్తాచెదారాలు పడవేయరాదని స్థానికులకు సూచించారు. దోమలు సంభావ్యత గల ప్రాంతాల ను ఎప్పటికప్పుడు గుర్తించి సంబంధిత శాఖల సమన్వ యంతో నివారణ చర్యలు చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు. డ్రై డే, వి సి హెచ్ యాప్ లలో వివరాలు అదే రోజు ఆన్లైన్ నమోదు చేయాలన్నారు ఈకార్యక్ర మంలో ఏ ఎం ఓ సూర్యనారా యణ, వి బి డి కన్సల్టెంట్ రామచంద్ర, హెల్త్ విజిటర్ చింతాడ ఉదయకుమారి, వైద్య సిబ్బంది పార్వతి, మౌనిక, దుర్గాప్రసాద్, జగదీష్ తది తరులు పాల్గొన్నారు.

# మంచి నీటి బోర్లుకు మరమ్మతులు చేపట్టాలి
### : కమిషనర్ రామలక్ష్మి

**బొబ్బిలి, మే 31, మేజర్‌న్యూస్:** పట్టణం లోని ఆయా వార్డు లో మరమ్మతులు గురైన మంచి నీటి బోర్లు కు మరమ్మతులు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ ఎల్. రామలక్ష్మి తెలిపారు.ఈ మేరకు శుక్రవారం కమిషనర్ శ్రీమతి ఎల్. రామలక్ష్మి క్షేత్ర స్థాయి పరిశీలనలో భాగంగాపలు వార్డుల ను పరిశీలించారు. అనంతరం మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీరు, ఇన్చార్జి శానిటరీ ఇన్స్పెక్టర్, పర్యావరణ ఇంజనీరు, పబ్లిక్ హెల్త్ మేస్త్రీలు, వార్డు ఎమినిటీ సెక్రటరీలు మరియు వార్డు శానిటేషన్ అండ్ ఎన్విరాన్మెంటల్ సెక్రటరీలతో సాయినగర్, స్వామి వారి వీధి, రైల్వే స్టేషన్ రోడ్డు మరియు ఆర్.టి.సి. కాంప్లెక్స్ ఏరియలలో పర్యటించారు. ఈ సందర్భంగా రైల్వే స్టేషన్ రోడ్డులో, ఆర్ అండ్ బి బంగ్లా వద్ద, ఆర్టీసీ కాంప్లెక్స్ ఏరియాలలో ఉన్న పైప్ లైన్ లీకులు పరిశీలించి వెంటనే అరికట్టవలసిందిగా మరియు వార్డులో ఉన్న బోర్వెల్స్ కు మరమ్మతులు చేయించవలసిందిగా మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీరు ని ఆదేశించారు. స్వామి వారి వీధిలో అపార్ట్మెంట్లో జరుగుతున్న ఆన్ సైట్ కంపోస్టింగ్ పరిశీలించి వారికి సూచనలు తెలియజేసారు.

# ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి
### అదనపు కమిషనర్ డాక్టర్. వి సన్యాసిరావు

**విశాఖపట్నం, మే 31, మేజర్‌న్యూస్:** ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి అని జివిఎంసి అదనపు కమిషనర్ డాక్టర్. వి సన్యాసిరావు పేర్కొన్నారు. శుక్రవారం ఆయన విధి నిర్వహణలో అందరి మన్ననలు అందుకొని పదవి విరమణ పొందిన జివిఎంసి లోని పలు హెూదాలలో పనిచేస్తున్న 15 మంది ఉద్యోగులను శాలువ, పూలమాలలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు విధి నిర్వహణలో భాగంగా ప్రజలకు ప్రభుత్వానికి ఎన్నో సేవలందించి పదవీ విరమణ అనంతరం తమ శేష జీవితాన్ని ఆనందదాయకంగా గడపాలని తెలిపారు. పదవీ విరమణ పొందిన 15 మంది ఉద్యోగులు చేసిన సేవలు చిరస్మరణీయమని వారు చేసిన సేవలకు కుటుంబ సభ్యులు అందించిన సహకారం మరువలేనివని పేర్కొన్నారు. మీరు అందించే అమూల్యమైన సేవలకు జీవీఎంసీ ఈ రోజు చేసిన ఒక చిరు సత్కారమేనని మీరు చేసిన సేవలు విలువ కట్టలేనివని పేర్కొంటూ వారిని అభినందించారు. ఈరోజు పదవి విరమణ పొందిన ఉద్యోగులు సూపరింటెండెంట్ ఎం.ఎల్ నర్సింగరావు, సీనియర్ అసిస్టెంట్ శాస్త్రి, జూనియర్ అసిస్టెంట్ మంగతాయారు, రికార్డు అసిస్టెంట్లు ఎన్. వెంకటేశ్వర రాజు, రమణమ్మ, టి పి బి ఓ జనార్ధన రావు, వర్క్ ఇన్స్పెక్టర్లు వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు, ఆఫీస్ సబార్డినేటర్ నాగేశ్వరరావు, మజ్దూర్ రాము, పీహెచ్ మేస్త్రిలు ఆదినారాయణ, కుమారి, కోమల, ఆదిలక్ష్మి, అప్పలనాయుడు జీవీఎంసీ నందు విధులను చిత్తశుద్ధితో నిర్వహించారని, వారి సేవలు ఇతర ఉద్యోగులకు ఆదర్శంగా నిలుస్తాయని అదనపు కమిషనర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జివిఎంసి డిప్యూటీ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం.వి.డి.ఫణి రామ్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పి. పద్మజ, ఏపీ ఎం ఈ ఎస్ ఏ కార్యవర్గ సభ్యులు అప్పలరాజు, జెమ్స్ ప్రెసిడెంట్ అప్పలనాయుడు, సభాధ్యక్షులు సన్నీ ఇతర జీవీఎంసీ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# కొత్త ట్రాఫిక్ నిబంధనలు వాహనదారులు తప్పక పాటించాలి



**పాతపట్నం, మే 31, మేజర్‌న్యూస్:** జూన్ 1 నుండి అమల్లోకి కొత్త మోటారు వాహన చట్టం... రూల్స్ అతిక్రమిస్తే, భారీ మూల్యం చెల్లించక తప్పదు... సిఐ ఎన్. సాయి జూన్ 1వ తేదీ నుండి అమల్లోకి కొత్త మోటారు వాహన చట్టం వచ్చిందని, జిల్లా ఎస్పి జి.ఆర్ రాధిక ఆదేశాలమేరకు మండల ప్రజలంతా గమనించి ట్రాఫిక్ నిబంధనలు తూచా తప్పకుండా పాటించాలని పాతపట్నం సిఐ నల్లి సాయి అన్నారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఆయన మాట్లాడుతూ మైనర్లయిన పిల్లలకు వాహనాలను ఇస్తే కొత్త నిబంధనలు మేరకు జరిమానాతో పాటూ జైలు శిక్ష తప్పదని, ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంగిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. మైనర్లు వాహనాలు నడిపితే ఇరవై ఐదు వేల రూపాయలు జరిమానా, మద్యం సేవించి వాహనాన్ని నడిపితే 6 నెలల జైలు, పదివేల అపరాధ రుసుము చెల్లించక తప్పదన్నారు. అలాగే వాహనాలు నడిపేటప్పుడు సెల్ఫోన్ మాట్లాడకూడదని, హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, అప్పుడే బారీ ప్రమాదాల నుండి బయటపడచ్చని, గమ్యానికి తొందరగా చేరుకోవాలనే తపనతో వేగంగా వాహనాలను నడిపి మన ప్రాణాలు, మనమే తీసుకుంటున్నామన్నారు. కొంత సమయం ఆలస్యమైన మన గమ్యానికి సురక్షితంగా చేరుకోవాలని, కుటుంబ సభ్యుల కోసం ఆలోచించి వాహనాలను నడపాలన్నారు. ముఖ్యంగా యువత బైక్ రేసింగ్ అంటూ అతివేగంతో నడపడంతో ప్రాణాలు కోల్పోయి తల్లితండ్రులకు శోకసంద్రంలో ముంచటమే కాకుండా ప్రజలను ఇబ్బందిపెడుతూ వారి ప్రాణాలుపోవడానికి కూడా కారకులవుతున్నారన్నారు.

# పదవీ విరమణ పొందిన గడ్డి నాయుడుకు యూటీఎఫ్ సన్మానం



**మాకవరపాలెం, మే 31, మేజర్‌న్యూస్:** మాకవరపాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా ప్రస్తుతం పని చేస్తున్న గండి గడ్డినాయుడు 42 సంవత్సరాల ఉపాధ్యాయ సర్వీసును పూర్తి చేసుకుని పదవీ విరమణ చేస్తున్న సందర్భంగా గడ్డినాయుడు మాష్టారు దంపతులకు నర్సీపట్నంలో ఆయన స్వగృహంలో యూటియఫ్ అనకాపల్లి జిల్లా పక్షాన శాలువా కప్పి పూలదండలతో శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి కలింగ సతీష్ మాట్లాడుతూ గడ్డి నాయుడు మాస్టారు ఉపాధ్యాయ వృత్తి జీవితంలో ఎంతో ఆత్మవిశ్వాసంతో ధైర్యంగా 42 సంవత్సరాల సర్వీసుని పూర్తి చేసి యూటిఎఫ్ సంఘంలో అనేక పర్యాయాలు జిల్లా కార్యదర్శి గాను ప్రస్తుతం మాకవరపాలెం మండలం అధ్యక్షులుగా పనిచేస్తూ సంఘానికి ఎంతో విలువైన సేవలు అందించారు. ఉపాధ్యాయ రంగ సమస్యలపై ఉద్యమాలు చేయడంలో అనేక సార్లు ప్రభుత్వం కేసులు పెట్టినా ధైర్యంగా ఎదుర్కొన్నారన్నారు. ఆయన శేష జీవితం ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, అదేవిధంగా పింఛన్‌రుల సమస్యలపై కూడా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూటీఎఫ్ ఉపాధ్యక్షులు గాయత్రి, సీనియర్ నాయకులు చిట్టియ్య, జల్లూరి ప్రసాద్, పాల్గొన్నారు.

## నేడు పాముల వలసలో
# హనుమ జయంతి ఉత్సవాలు



**తెర్లాం, మే 31, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని పాముల వలస గ్రామంలో నేడు హనుమ జయంతి ఉత్సవాలు ప్రారంభం కానున్న ట్టు ఆలయ ఉత్సవ కమిటీ నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం జరుగు అభయాంజనేయ స్వామి వారి కి సింధూర వర్ణాలు తమల పాకుల తోను నిమ్మకాయ లతో తయారు చేసిన హారాలు కుంకుమ పూజలు నిర్వహిస్తారు. ఆలయ అర్చకులు కడారు కైలాస రావు వేద మంత్రోహస్తాత్రాలతో కడు రమణీయంగా నిర్వహించే దుకు కమిటీ నిర్వాహకులు ఏర్పాటు చేయడం విశేషం. ఆలయ నిర్మాణ పెద్దలు స్వర్గీయ అ మరపు సింహాచలం అప్పల నారాయణమ్మ దంపతులు జ్ఞాపకార్థం ఆలయ కమిటీ నిర్వాహకులు భక్తులకు పూజకు కావలసిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. బూ రీ పేట గ్రామానికి చెందిన ఓ భక్తుడు బూ రీ అప్పలనాయుడు గోధుమ నూక తో తయారు చేసిన ప్రసాదాన్ని వితరణ చేయడం మరో విశేషం. పూజ అనంతరం భకులకు అన్న సమారాధన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి నట్టు వారొక ప్రకటనలో తెలిపారు. అందరూ భాగ స్వామ్యం కావాలని కార్యక్రమం విజయ వంతం చేయాలని వారు కోరారు.

## ఘనంగా ప్రపంచ పొగాకు
# వ్యతిరేక దినోత్సవం



**శ్రీకాకుళం, మే 31, మేజర్‌న్యూస్:** ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ మరియు జాతీయ పొగాకు నియంత్రణ కార్యక్రమములో భాగంగా పొగాకు వినియోగం కు వ్యతిరేకంగా జిల్లా ఆరోగ్య ప్రధాన అధికారి కార్యాలయం నుండి ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీలో భాగంగా డి ఎం అండ్ ఎచ్ ఓ ఆఫీస్ వద్ద మానవహారంగా ఏర్పడి పొగాకు వినియోగాన్ని వ్యతిరేకంగా ప్రతిజ్ఞ మరియు నినాదాలు ఇవ్వడం జరిగింది, ఈ రోజు నుండి 20 రోజులపాటు పొగాకు వినియోగానికి వ్యతిరేకంగా వ్యూహాత్మక కార్యచరణను ప్రకటించారు ఇందులో భాగంగా ప్రతి విద్యా సంస్థను పొగాకు రహిత విద్యాసంస్థల ప్రకటించడం గ్రామాలలో పొగాకు వినియోగాన్ని రూపుమాపే దిశగా పౌరలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం సిగరెట్ మరియు పొగాకు ఉత్పత్తుల చట్టం- 2003 కఠినంగా అమలు పరచడం కోసం తీసుకోవాల్సిన చర్యలు గూర్చి వివరించారు ఈ కార్యక్రమంలో అడిషనల్ డి ఎం అండ్ ఎచ్ ఓ డాక్టర్ ప్రసాద్ ఎన్ సి డి పి ఓ డాక్టర్ శ్రీదేవి డీపీఎంఓ డాక్టర్ లక్ష్మి ,డి ఈ ఎం ఓ పైడి వెంకట్రామన్, డీసీఎం రవి ప్రసాద్, సైకాలజిస్ట్ సురేష్ మరియు ఎఫ్ ఎల్ సి అప్పారావు ఏఎన్ఎం, ఆశా వర్కర్స్ ,స్టూడెంట్స్ ,ఎన్జీవోస్ ,ఇండియన్ రెడ్ క్రాస్ వారు పాల్గొన్నారు.

# గిరిజనులకు సేవలు అందించడం అదృష్టంగా భావించాలి

**సీతంపేట, మే 31, మేజర్‌న్యూస్:** ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పదని అందుగిరిజజనులకు సేవాలాందించడం అదృష్టం ంగా భావించవచ్చని ఐటీడీఏ శుభంబన్సల్ అన్నారు శుక్రవారం ఐటీడీ ఏ ఏ పీఓ బాధ్యతలు నిర్వహించిన రోసిరెడ్డి పదవీవిరమణ చేశారు ఈ సందర్భంగా ఐటిడి ఏపీఓ శుభంబన్సల్ ఆధ్వర్యంలో రోసిరెడ్డిని ఉద్యోగులంతా ఘనంగాదుస్సాలువుతో సత్కరించారు. శేషజీవితాన్ని కుటుంబంతో గడపాలని పీఓ అన్నారు.ఈకార్యక్రమంలో గిరిజన సంక్షేమ ఈ ఈ సింహాచలం, పిహెచ్ ఒ వెంకటి గణేష్, పి ఏ ఒ హరికృష్ణ, డైప్యూటీ డి ఈ ఒ పి నారాయడు, సూపరేండ్స్ దేస్, వెంకటేశ్వర్లు ఏ పి ఎం కోటిబాబు తదితరఐటీడీఏ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## గ్రామ పంచాయతీల్లో
# ముమ్మరంగా పారిశుధ్యం పనులు
### ముమ్మరంగా కాలువల్లో పూడిక తీతపనులు



**గరుగుబిల్లి, మే 31, మేజర్‌న్యూస్:** పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు మండల పరిధిలోని ఆయా గ్రామపంచాయ తీల్లో ముమ్మరంగా పారి శుధ్యం పనులు చేపడుతు న్నారు. ఈమేరకు మండల పరిధిలోని మరుపెంట, రావివలస, ఉద్దవోలు, కొత్తపల్లి , తదితర గ్రామాల్లో పక్కా కాలువల్లో పూడికతీత పనులు ముమ్మరంగా చేపడుతున్నారు. ఈమేరకు కాలవుల్లో పూడికలు తొలగిం చడం తోపాటు గ్రామపంచా యతీ పరిధిలో పలుచోట్ల ఉన్న పిచ్చి మొక్కలను తొలగిం చడం జరుగుతుందని మండల ఈ ఓ పి ఆర్ డి ఎల్ గోపాలరావు తెలిపారు. అదేవిధంగా మండల పరిధిలోని ఆవ గ్రామపంచాయతీలో పూర్తిస్థాయిలో పారిశుధ్యం మెరుగుపరిచేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు.

# మండలంలో పర్యటించిన జిల్లా విద్యాధికారి



**లక్కవరపుకోట, మే 31, మేజర్‌న్యూస్:** మండలం లో శుక్రవారం జిల్లా విద్యాది కారి లక్ష్మణరావు పర్యటించారు ఈ సందర్భంగా ఎల్ కోట జడ్పీ హై స్కూల్ లో జరుగుతున్నా పదవతరగతి సప్ల మెంటరీ పరీక్షా కేంద్రాన్ని పరిశీలించారు అలాగే విద్యాకానుక మెటీరియల్ ను పరిసీలించి మండల విద్యాధికారికి పలు సూచనలు చేసారు విద్యాకానుక వస్తువులు సక్రమంగా వున్నవి లేనివి పరిశీలించారు అందరికి విద్యాకానుక అందించాలి అని ఏదైనా సమస్య ఉంటే తనకు తెలపాలని సూచించారు ఈ కార్యక్రమం లో ఎం ఈ ఓ లు కూర్మారావు తదితరులు పాల్గొన్నారు.

# పింఛన్ల పంపిణీకి ఏర్పాట్లు



**మాడుగుల, మే 31, మేజర్‌న్యూస్:** మాడుగుల మండలంలో పింఛన్ల పంపిణీకి ఏర్పాట్లు పూర్తి చేశామని ఎంపీడీఓ కాళీప్రసాద్ తెలిపారు. మండలంలో 29 పంచాయతీల్లో 11,929 మంది పింఛన్‌దారులకు రూ.3.58 కోట్లు పింఛన్లు పంపిణీ చేయనున్నామన్నారు. వీరిలో 3,008 మంది వఅద్ధులు, దివ్యాంగులకు రూ.90.21 లక్షలు ఇంటింటికీ వెళ్లి అందజేస్తామన్నారు. మిగిలిన 8,921 మందికి రూ.2.68కోట్లు బ్యాంక్ ఖాతాలకు జమ చేయనున్నట్లు వెల్లడించారు.

# ఈసెట్‌లో 11వ ర్యాంక్ సాధించిన పూర్ణిమ



**మాడుగుల, మే 31, మేజర్‌న్యూస్:** మాడుగులకు చెందిన మామిడి లక్ష్మీరావు, మల్లీశ్వరి దంపతుల కుమార్తె పూర్ణిమ ఏపీఈ సెట్ ఫలితాల్లో సత్తా చాటింది. అగ్రికల్చర్ ఇంజినీరింగ్ విభాగంలో 99 మార్కులతో రాష్ట్ర స్థాయిలో 11వ ర్యాంకు సాధించింది. లక్ష్మీరావు మాడుగుల బస్టాండులో టీ దుకాణం నిర్వహిస్తూ తన ఇద్దరు కుమార్తెలను చదివిస్తున్నారు. పూర్ణిమ పదో తరగతి స్థానిక ఆర్సీఎం బాలికల పాఠశాలలో, డిప్లమో అనకాపల్లి ఆర్‌ఈసీఎస్‌లో చదివింది.

## కొండ వెలగాడ ఎంప్లాయిస్ వెంకటలక్ష్మీకి
# రూ 60 వేలు ఆర్థిక సహాయం

**నెల్లిమర్ల, మే 31, మేజర్‌న్యూస్:** గుర్ల మండలం,భూపాలపురం గ్రామానికి చెందిన నైదాన వెంకట లక్ష్మీ ఆటోలో ప్రయాణిస్తుండగా ముద్దురూ సమీపంలో ఆటో బోల్తా పడి ప్రమాదానికి గురైంది.. ఈ యాక్సిడెంట్ లో ఆమెకు.తీవ్రంగా గాయాలు తగిలాయి విషయం తెలుసుకున్న కొండవెలగాడ ఎంప్లాయిస్ యూనియన్ బృందం ఆ గ్రామానికి చెందిన యువత తక్షణమే స్పందించి కొంత అమౌంట్ ను ఏర్పాటు చేసి.విజయనగరం హాస్పటల్లో చికిత్స పొందుతున్నా నైదాడ వెంకటలక్ష్మి నీ కె వి డి ఎంప్లాయిస్ ,యువత , ఆమెను పరామర్శించి ఆ కుటుంబ సభ్యులను కలిసి ధైర్యం చెప్పి ఓదార్చారు. వెంకట్ లక్ష్మి నిరుపేద కుటుంబం కావడంతో రూ 60 వేల రూపాయలు ఆర్థిక సహాయంను ఆమె తల్లిదండ్రులకు అందజేశారు. కె వి డి ఎంప్లాయిస్ , ఆ గ్రామ యువత ఇప్పటికీ చాలా సేవా కార్యక్రమాలు చేశారు.

# టిడిపి వర్క్ షాప్‌లో పాల్గొన్న లోతుగెడ్డ



**కొత్తూరు, మే 31, మేజర్‌న్యూస్:** విజయవాడలో తెలుగుదేశం పార్టీ నిర్వహించిన రాష్ట్ర స్థాయి వర్క్ షాప్ లో తెలుగుదేశం నేత లోతుగెడ్డ తులసీ వర ప్రసాదరావు పాల్గొన్నారు. ఇటీవల నిర్వహించిన సార్వత్రిక ఎన్నికలలో పాతపట్నం నియోజకవర్గం జనరల్ ఏజెంట్ లోతుగెడ్డ వ్యవహారించారు. ఈ నెల నాల్గవ తేదీ నా నిర్వహించే కౌంటింగ్ ప్రక్రియ లో జనరల్ ఏజెంట్ వ్యవహరిం చాల్సిన తీరు పై జనరల్ ఏజెంట్లకు పార్టీ అధిష్టానం సలహాలు, సూచనల పై శిక్షణ ఇచ్చింది. కౌంటింగ్‌లో ఏజెంట్లు అప్రమత్తతగా వ్యవహారించాలని తెలియజేశారు.

## నారా చంద్రబాబు నాయుడును
# కలిసిన కర్రోతు బంగార్రాజు



***నెల్లిమర్ల, మే 31, మేజర్‌న్యూస్:*** *తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడుని హైదరాబాద్. ఆయన నివాసంలో నెల్లిమర్ల నియోజకవర్గ ఇన్ఛార్జ్ కర్రోతు బంగార్రాజు మర్యాద పూర్వకంగా కలిశారు. బంగార్రాజు తో చంద్రబాబు నాయుడు పలు కీలక విషయాలపై చర్చించినట్లు సమాచారం. సార్వత్రిక ఎన్నికల్లో కూటమిదే విజయమని చంద్రబాబు ధీమా వ్యక్తం చేసినట్లు. బంగారు రాజు తెలిపారు.*